ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -243 | పేజీలు - 12 | వెల - 03/- | శనివారం13 డిసెంబర్ 2025

## నాలెడ్జ్, ఏఐ, ఎకానమీ

# హబ్ గా విశాఖ

### కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**విజన్‌తో ముందుకెళు తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం**

**అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి**

**గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం**







విశాఖపట్టణం,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**:ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.మిగతా 2లో...

## డిజిటల్ పద్ధతిలో 'జనాభా లెక్కింపు'

**జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్... అదే సమయంలో కులగణన కూడా!**

**2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ**

**దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన**

**జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం**

**స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం**





**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'మిగతా 2లో...

## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



న్యూఢిల్లీ,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**: విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల మిగతా 2లో...

## 10 మంది లోయలో పడ్డ బస్సు.. దుర్మరణం

**అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**

అల్లూరిజిల్లా,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లిమిగతా 2లో...







## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

**ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత**

**క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ**

**కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు**

అమరావతి,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు.విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్,మిగతా 2లో...

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

**మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం**

హైదరాబాద్,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు మిగతా 2లో...



## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

**అధికారులో పనుల ప్రగతిపై ఆరా**

విశాఖపట్టణం,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**ఉత్తరాంధ్రలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని ఆయన పరిశీలించారు. అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో మాట్లాడిమిగతా 2లో...



## వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం

**జగన్ నిర్వాకానికి ఇది పరాకాష్ట**

**రైతులతో కలిస ప్రాజెక్టు పనులను పరిశీలన**

**పరిస్థితిని రైతులకు వివరించిన మంత్రి నిమ్మల**



# డిజిటల్ పద్ధతిలో 'జనాభా లెక్కింపు'

(మొదటి పేజి తరువాయి)

ఇళ్ల జాబితా, గృహ గణన' చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్ ' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది. ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

**అమలు, ప్రయోజనాలు:**ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్ విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం.

# నాలెడ్జ్,ఏ ఐ , ఎకానమీ హబ్ గా విశాఖ

(మొదటి పేజి తరువాయి)

. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం

(మొదటి పేజి తరువాయి)

వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ స్టేడియంలో నేడు సాయంత్రం మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

**మ్యాచ్‌కు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడి**

**మ్యాచ్ కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు**

**టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే మ్యాచ్‌కు రావాలని సూచన**




హైదరాబాద్,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )** హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నేడు రాత్రి 7 గంటలకు జరగనున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గ్లోబల్ సాకర్ లెజెండ్ లియోనెల్ మెస్సీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా' టూర్‌లో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. టిక్కెట్లు కలిగిన వారు మాత్రమే మ్యాచ్‌కు హాజరుకావాలని సూచించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో 34 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మెస్సీ రేపు సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటాడు. అక్కడి నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలను ఖరారు చేశారు. రేపు రాత్రి మెస్సీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేయనున్నాడు.

# 15న సిఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ

హైదరాబాద్,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )** రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదిరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.



# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజి తరువాయి)

ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు.కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం



ఒంగోలు,**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )** జగన్ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే నాటికి ఇంకా రూ.4వేల కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే, పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేసి దగా, మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని అన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా.. జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో 18 కి.మీ ప్రయాణించి క్లిష్టమైన లైనింగ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు.'వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం, జిల్లా రైతులకు తెలియాలనే.. రైతులతో కలసి సమీక్ష నిర్వహించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, 18 నెలల్లోనే టన్నెల్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్య పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్లు పూర్తి చేశాం. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలు పెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. తీగలేరు కెనాల్‌కు సంబంధించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాం. మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు చేస్తున్నాం.

# ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

(మొదటి పేజి తరువాయి)

ఆరా తీశారు. ఇక భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ - విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టులపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో కీలకమైన ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ - విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టుల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర సీఎస్ విజయానంద్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ మాస్టర్ ఎ÷-లాన్ అజెండాపై సమావేశంలో చర్చించారు.

# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెస్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కల్లూరు జెడ్పీ హైస్కూల్లో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ

## మహిళల భద్రత కోసం శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగంపై శక్తి టీం అవగాహన

### - ప్రమాదంలో 5 నిమిషాల్లో పోలీసుల సహాయం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మహిళల భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగం, దాని ప్రయోజనాలపై శక్తి టీమ్ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా పియస్ డీఎస్పీ ఎం. ఉపేంద్రబాబు పర్యవేక్షణలో, మహిళా పియస్ సీఐ శ్రీమతి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అధికారులు మాట్లాడుతూ బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు శిక్షార్హ నేరం అని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, అభివృద్ధి పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

**శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వివరాలు**

అత్యవసర పరిస్థితుల్లో మొబైల్‌ను 5 సార్లు షేక్ చేస్తే కంట్రోల్ రూమ్‌కు అలర్ట్

సమీపంలోని పోలీసులు 5 నిమిషాల్లో హాజరు

ఇంటి నుంచే ఫిర్యాదు చేసే సౌకర్యం

మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన సెక్యూరిటీ టూల్‌శక్తి టీమ్ సభ్యులు డయల్ 112, 181, చైల్డ్‌లైన్ 1098, కర్నూలు పోలీస్ వాట్సాప్ 7777877700, సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ 1930 వంటి అత్యవసర సేవల ప్రాముఖ్యతను వివరించారు. వరకట్న వేధింపులు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా మోసాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న దోపిడీలు వంటి అంశాలపై విద్యార్థులకు జాగ్రత్తలు సూచించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం. మహబూబ్ ఖాన్, కానిస్టేబుల్ ఆర్.కె. నాయక్, స్కూల్ హెడ్‌మాస్టర్ బి.సి. హుస్సేన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సహా 700 మంది పాల్గొన్నారు.

# తుంగభద్ర నీటి నిలిపివేతపై ముందస్తు చర్యలు వేగవంతం

## నీటి లీకేజీల నియంత్రణ ప్రత్యామ్నాయ బోర్లు, ట్యాంకర్ సప్లైపై దృష్టిసారించిన కమిషనర్ పి. విశ్వనాథ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
వచ్చే జనవరి 10 తర్వాత తుంగభద్ర నది ద్వారా నగరానికి అందే నీటి పారుదలను నిలిపివేయనున్న నేపథ్యంలో, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.





శుక్రవారం ఎస్‌బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్, అమెనిటీస్, తాగునీటి విభాగాల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు.
కమిషనర్ మాట్లాడుతూ%ొ% వేసవి కాలానికి ముందుగానే ట్యాంకుల శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ బోర్లు ఏర్పాటు చేయాలని, పనిచేయని మోటార్లను తక్షణం మరమ్మతు చేయాలని సూచించారు. పవర్‌బోర్ల వినియోగాన్ని పెంచడం, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందించే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
ప్రతి ప్రాంతంలో నీటి లీకేజీలు పూర్తిగా నియంత్రించేందుకు పైపులైన్ మరమ్మతులను రోజువారీ పర్యవేక్షించాలని, లీకేజీలు గుర్తించిన వెంటనే స్పందించే ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.
సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏఈలు, ట్యాబ్ ఇన్‌స్పెక్టర్లు, ఫిట్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టేది ఎవరు...!

## - తహాశీల్దార్ కు దళిత సంఘాల నాయకులు వినతి

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్)**
మంత్రాలయ పుణ్యక్షేత్రంలోని తుంగభద్ర నదిలో ఇసుకను యదేచ్ఛగా అక్రమార్కులు పార్టీలకు అతీతంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే, అరికట్టాల్సిన రెవెన్యూ శాఖ, మైనింగ్ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసి, చూడనట్లుగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల రంగన్న అలియాస్ నేపాల్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షులు చార్లెస్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్ లు కలిసి తహసిల్దార్ రమాదేవి కు వినతి పత్రం అందించారు. ఇసుక బకాసురులు ఒక ట్రిప్పు 4000 నుండి 5000 వరకు అక్రమ ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంటే అధికారులు మాత్రం మామూళ్ళు మత్తులో నిలిచిపోయారని ప్రజలు చర్చించుకుంటున్నారని అక్రమదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అక్రమ ఇసుక ట్రాక్టర్ లపై అధికారులు వాటాలు పంచుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇందులో వాటాలు వెళుతున్నాయని, అందుకే రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ, మైనింగ్ అధికారులు చూసి, చూడనట్లు వ్యవరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ప్రభుత్వ అధికారులకు



ప్రభుత్వ జీతం ను పక్కన పెట్టి అక్రమ సొమ్ముకు అలవాటు పడి అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారని, ఇలాంటి వాటిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి తుంగభద్ర నదిని సందర్శించి అధికారులు పై సస్పెండ్ వేటు వేయాలని, అలాగే ఇసుక బకాసురల నుండి తుంగభద్ర నదిని, మరియు భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇటీవల ఇసుక అక్రమదారులపై పాత్రికేయులు నిజాన్ని నిర్భయంగా రాస్తున్న వారిపై అక్రమ ఇసుకదారులు బెదిరించి, దాడి చేయడానికి ప్రయత్నం చేశారంటే ఇసుక అక్రమదారులు ఎంత బరితెగించారో అర్తం అవుతోందని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ఎదుటే పాత్రికేయులను బెదిరించిన పోలీసు అధికారులు పట్టించుకోలేక పోతున్నారంటే అక్రమ ఇసుకదారులు వారికీ మమ్ముళ్ల ఎంత ముట్ట చొప్పుతున్నారో ఇంటే అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇవ్వన్నీ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయినా కూడా పోలీస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోవు వేసివి కాలంలో మంత్రాలయం, కలుదేవకుంట, చిలకలడోన కు తుంగభద్ర నది నుండి నీరు సరఫరా అవుతుందని ఇసుక అక్రమార్కులు ఇసుకను తోడేస్తే భూగర్భ జలాల అడుగంటిపోతున్నాయని, తాగు నీటి సరఫరా నిలిచిపోతే గ్రామాలకు తాగునీటి కష్టాలు మొదలు అవుతాయని వారు అన్నారు. తమరు మండల మేజిస్ట్రేట్ అయినందున ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని వారు వినతి పత్రం అందచేశారు.

# కర్నూలులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## జనవరి నుంచి ఇప్పటివరకు 8,787 కేసులు నమోదు

### -కఠిన చర్యలకు సిద్ధం అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
కర్నూలు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత ముమ్మరం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. 2025 జనవరి నుండి డిసెంబర్ 11 వరకు మొత్తం 8,787 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, కర్నూలు పోలీసులు రోజువారీగా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. అనుమానాస్పద వాహనాలను నిలిపివేసి బ్రీత్ అనలైజర్‌తో డ్రైవర్లను పరీక్షిస్తున్నారు.డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే ఒక నెల జైలు శిక్ష కూడా విధించబడుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రయాణికుల భద్రత కోసం ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేసినట్లు కూడా తెలిపారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ స్పష్టం చేశారు





# 23.62 లక్షల ఎరువులు అమ్మకాలు నిలుపుదల - ఇంటర్నల్ స్క్వాడ్

## సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ విజయ మోహన్










**ఎమ్మిగనూరు, డిసెంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు, ఎరువుల దుకాణం తనిఖీల్లో భాగంగా ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న కిసాన్ మాల్ 20.86 లక్షలు, శ్రీ మంజునాథ ట్రేడర్స్ 1.67 లక్షలు, మరియు మారుతీ ఫెర్టిలైజర్స్ 1.09 లక్షలు విలువలు చేసే ఎరువులు "ఓ" ఫామ్ ఇన్క్లూడింగ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారు కావున అమ్మకాలు నిలుపుదల చేయడ మయినది.
ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ,పత్తికొండ విజయ్ మోహన్ , ఇందువెంట సహాయ వ్యవసాయ సంచాలకులు ,ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి , మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు, ఎం.శివశంకర్, ,వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు

# 14న "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం"ను జయప్రదం చేయండి.

## - రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు






**ఎమ్మిగనూరు, డిసెంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం జిల్లా "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ ఆదివారం డిఈఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని" శ్రీ కుర్ణి కళ్యాణ మండపం" లో జరగబోయే "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" సభకు జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ తప్పకుండా రావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం వెంకటేష్, ఇస్మాయిల్, రంజాన్, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడికల్ ఎస్సీ కాలనీలో చీకటి

## అనధికారకంగా తొలగించిన విద్యుత్ సిబ్బంది

### విద్యుత్ ఏ ఈ పై అధికారులకు కంప్లైంట్ చేస్తాం



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 12, (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో ఈ సాయంకాలమున ఎమ్మిగనూరు ఏఈ సిబ్బంది వారు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి కనెక్షన్లు అనధికారకంగా తొలగించడం జరిగింది. ఇదేమిటని ప్రజలు ప్రశ్నించగా మీరు బిల్లులు చెల్లించాల్సిందే అని వాళ్ళు చెప్పడం జరిగింది. మేము ఎస్సీలము మాకు 200 యూనిట్లు వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని చెప్పినా కూడా వినకుండగా వారి ఇంటికి సప్లై కరెంట్ కనెక్షన్లను కట్ చేయడం జరిగింది దాదాపుగా 100 ఇండ్లకు పైగా కరెంట్ కట్ చేసిన ఎమ్మినూరు ఏఈ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు ఈ విషయంపై సోమవారం నా కలెక్టర్ వారి ప్రజా దర్బార్ కు తీసుకెళ్తామని వారు తెలిపారు.

# సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం ఘనంగా నిర్వహణ

## ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు

### నగదురహిత చికిత్స అందుబాటులో - జిల్లా న్యాయ సేవాధికారి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు కొత్తపేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు %ఆ% జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మాట్లాడిన జడ్జి "ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన దేశంలోని నిరుపేదలకు పెద్ద వరంగా మారింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.5 లక్షల వరకు ఉచిత, నగదురహిత చికిత్స పొందవచ్చు" అని తెలిపారు. రోగి హాస్పిటల్‌లో చేరిన సమయం నుంచి డిశ్చార్జ్ అయ్యిన తర్వాత 15 రోజుల పాటు వచ్చే చికిత్సా ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుందని వివరించారు.అలాగే 16%-%59 ఏళ్ల మధ్య వయస్సు గల ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలు, పెయింటర్లు, సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులు వంటి వర్గాలు ఈ పథకం కింద లబ్ధి పొందవచ్చని తెలిపారు.డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ శివరాం మాట్లాడుతూ, లబ్ధి పొందాలనుకునే వారు ప్రధాని జన ఆరోగ్య యోజన అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ అనంతరం అర్హతను తెలుసుకోవడానికి 14555 లేదా 1800-111-565 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, సిబ్బంది, ఆశా వర్కర్లు, కొత్తపేట కాలనీవాసులు పాల్గొన్నారు.

# నగర నలుమూలల అభివృద్ధికి కృషి

## - మేయర్ బి.వై. రామయ్య స్థాయి సంఘ సమావేశంలో 20 తీర్మానాలకు ఆమోదం

## 2025-26 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
కర్నూలు నగరాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసే దిశగా మున్సిపల్ పాలక సంస్థ కృషి చేస్తుందని మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన స్థాయి సంఘ సమావేశంలో మొత్తం 20 అజెండా తీర్మానాలు ఆమోదం పొందాయి. అదేవిధంగా 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను కూడా సభ ఆమోదించింది.
కమిషనర్ పి. విశ్వనాథ్, సభ్యులు నారాయణ రెడ్డి, మునెమ్మ, షేక్ అహ్మద్, వై. వెంకటేశ్వర్లు, టీసీ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, ప్రజారోగ్య అధికారి శివనాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన కీలక తీర్మానాలు**

చెత్త సేకరణ కోసం 10 ట్రాక్టర్లను రెండు నెలలు కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించేందుకు ఆమోదం.
మిగిలిన వాటికి టెండర్ విధానం అనుసరించనున్నారు.
ప్రేమ్ నగర్%-%2 పార్కు అభివృద్ధికి 15 లక్షలు మంజూరు.
మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు అభివృద్ధికి 15 లక్షలు కేటాయింపు.
ఎల్ఐసి కాలనీ పార్కు అభివృద్ధికి 25 లక్షలు మంజూరు.
బిర్లా భవన్ పార్కు అభివృద్ధికి 20 లక్షలు ఆమోదం.
మద్దూర్ నగర్ పార్కు కోసం 15 లక్షలు కేటాయింపు.
సి.క్యాంపు పార్కు అభివృద్ధికి 15 లక్షలు కేటాయింపు.
స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ డీపీఆర్ టెండర్‌కు యస్‌జిజి ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు ఎల్ ఓఏజారీ.
ప్రధానమంత్రి పర్యటనలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు 2.34 లక్షలు విడుదల.
అశోక్ నగర్ వాటర్ ట్రీట్మెంట్‌లో శుద్ధి %ం% క్లోరినేషన్ కోసం 99.80 లక్షలు కేటాయింపు.
వీధి దీపాల కోసం విడిభాగాల కొనుగోలుకు 49.50 లక్షలు ఆమోదం.
పారిశుద్ధ్య సిబ్బంది నేమ్‌బోర్డుల ఏర్పాటుకు 2.44 లక్షలు కేటాయింపు.
ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు 50 వాకీటాకీల కొనుగోలుకు 22 లక్షలు కేటాయింపు.
మెడికల్ కాలేజ్ గేట్ నం.3%-%4 మధ్య రోడ్డు విస్తరణ, బిటి రోడ్ పనులకు 15 లక్షలు ఆమోదం.
కెవిఆర్ ప్రైడ్ ప్లాజా షాప్ నం.12ను బోయా సేతురాం గంధర్వకు నెలసరి అద్దె 7,080తో 5 ఏళ్ల లీజు.
గుత్తి రోడ్ జంక్షన్ పార్కింగ్ లీజులు వీలర్ 5, ఫోర్ వీలర్ 10 వసూలు హక్కులు ఒక సంవత్సరానికి కేటాయింపు.
స్ట్రీట్ వెండింగ్ జోన్ల (గ్రీన్, అంబర్, రెడ్) ఏర్పాటు %ం% మార్కింగ్ పనులకు 23.50 లక్షలు ఆమోదం.
నగర పార్కుల నిర్వహణకు 32 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను 6 నెలలపాటు నియమించేందుకు 49.98 లక్షలు కేటాయింపు.
50వ వార్డు మౌలి మిస్కిన్ దుర్గ ముస్లిం స్మశాన వాటికలో తాగునీటి సౌకర్యం, శాశ్వత నిర్మాణాలకు 23.50 లక్షలు మంజూరు.
28వ వార్డు దూపాడు ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణానికి 9.20 లక్షలు ఆమోదం.

# వసతి గృహాల్లో విస్తృత తనిఖీలు

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి



**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి శుక్రవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా అనంతపురం నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న ఎఫ్.పి షాపు నంబర్.1285039 లో తూకం తక్కువగా ఉన్న కారణం చేత రాగులు, జొన్నలు ఇవ్వడం లేదని డీలర్ పై 6ఏ కేసు నమోదు చేయడం జరిగింది. పామిడి మండలంలో ఎఫ్.పి షాపు నంబర్. 1212005 లో నారాయణమూర్తి ప్రజలందరికీ బియ్యం, నిత్యవసర సరుకులు బాగా పంపిణీ చేస్తున్నారన్నారు. పామిడిలోని ఎంపీపీ స్కూల్ హరిజనవాడ, ఎంపీపీ స్కూల్ నాగిరెడ్డి కాలనీలో గంజి వార్చుతున్నారు హెచ్ఎంకి మెమో ఇవ్వమని ఆదేశాలు ఇచ్చారు. ఏపీ మోడల్ స్కూల్ పామిడిలో గుడ్లు చాలా చిన్నగా ఉన్నవి మార్చమని చెప్పారు. జడ్పీహెచ్ స్కూల్ లక్ష్యంపల్లి, పెద్దవడుగూరు మండలం పిహెచ్సి పెద్దవడుగూరు, కేజీబీవీ పెద్దవడుగూరు, జడ్పీహెచ్ గర్ల్స్ స్కూల్, కొంతమంది పిల్లలు మాత్రమే ఎండిఎం తీసుకుంటున్నారు, రాగి పిండి ప్యాకెట్స్ ఏడు ఎక్స్పైర్ అయినవి ఉన్నవి, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ సేవాగడ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం రాజాపురం, గుత్తి లో ఉన్న తనిఖీ చేసి స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి చల్లా లలిత, సమగ్ర శిక్ష జిసిడిఓ కవిత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాశ్వతంగా హంద్రీనీవా కాలువకు తూము ను ఏర్పాటు చేయండి



**చిప్పగిరి, డిసెంబర్, 12,( రిపబ్లిక్ న్యూస్)** హంద్రీనీవా కాలువ నుండి చిప్పగిరి కెనాల్ కు శాశ్వతంగా హంద్రీనీవా కాలువ కు తూము ను ఏర్పాటు చేయాలని సొసైటీ చైర్మన్ కొండ రామాంజినేయులు, మండల కన్వీనర్ పురుషోత్తం హంద్రీనీవా కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు నాయక్ కు వినతి పత్రం అందించారు, శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్ళాము అని ఇన్చార్జ్ గారు కలెక్టర్ గారితో మాట్లాడగా కలెక్టర్ వెంటనే స్పందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారని, ఈ సమస్యను పై అధికారులకు పంపించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# కొత్తూరు సుబ్బరాయుని లో ఆర్.జే.సీ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు

## -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**పాణ్యం ,డిసెంబర్ 12. (ప్రజా రిపబ్లిక్ న్యూస్).**
ప్రముఖ శైవ క్షేత్రమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, క్రిష్టయ్య స్వామి, రోహిత్ శర్మ, సిబ్బంది ఆలయ సాంప్రదాయముల అయిన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదం, స్వామివారి ప్రతిమను అందజేశారు. ఆలయ పరిసరములు అంతయు పరిశీలించి, రాబోవు తరాల భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూమి సేకరణ చేయాలని, వేయుటకు భక్తుల సహకారము తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శివాలయం నిర్మాణము, ఇప్పటికైనా పెద్ద నిర్మాణము పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి మోహన్, ఇంజనీర్ రవి కిరణ్, ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, సందవరం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి విచారణ లేకుండా లోక్ అదాలత్ లో కేసులు కొట్టివేయడం చట్టవిరుద్ధం

## ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు.కె.పి.రాజు




**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** న్యాయం ప్రజలకు సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన లోక్ అదాలత్ వ్యవస్థ ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో పౌరుల హక్కులని దెబ్బతీసే ఆయుధంగా మారిపోతుందని ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు.కె.పి.రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు.కె.పి.రాజు మాట్లాడారు. స్వప్రంద సమ్మతి అనే మూలసిద్ధాంతాన్ని పక్కనపెట్టి, కేసులను సమస్య పరిష్కారమైందని చూపుతూ ఏకపక్షంగా కేసులు కొట్టివేయడం చట్టవిరుద్ధం. "న్యాయమా నీ చిరునామా ఎక్కడ ?"అని పౌరులు ప్రశ్నించారు. లోక్ అదాలత్ లో కేసులు ముగించడానికి రెండు పక్షాలు స్వచ్ఛందంగా ఒప్పుకోవాలి. కానీ వాస్తవంలో, చాలా మంది పౌరులు తమ కేసులు లోకఅదాలత్‌కి పంపించారని కూడా తెలియకుండా కేసులు రద్దయిపోయిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు.న్యాయం కోసం సంవత్సరాలుగా తిరుగుతున్న వారు ఒక్కసారిగా విచారణ లేని ముగింపుతో తమ హక్కులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమైన "న్యాయం అందరికీ అందాలి" అనే నమ్మకం దెబ్బతింటోందన్నారు.అధికార దుర్వినియోగానికి తలుపులు తెరుచుకుంటున్నాయని వారు తెలియజేశారు.ఇప్పటికైనా న్యాయవ్యవస్థ కళ్ళు తెరచి రేపు జరగబోయే లోక్ అదాలత్ లో సంఖ్య కోసం లేక అధికారుల మెప్పు కోసం మేము అన్ని ముగిస్తామని గొప్పలు కాకుండా చట్టబద్ధమైన విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ టివి రెడ్డి, సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాయల కొండయ్య, ఆర్టీఐ కార్యకర్తలు సాకే సుధాకర్, సత్యనారాయణ, రాధాకృష్ణారెడ్డి, కుంచె తిప్పేస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

## జిల్లాలో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి విస్తృత ప్రచారం, ఇంటింటి కార్యక్రమంపై దృష్టి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
కర్నూలు జిల్లాలో డిసెంబర్ 21న జరగనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్, జిల్లాలో 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని, ఎవరూ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ 21న బూత్ స్థాయిలో, అలాగే ఆ రోజు మిస్ అయిన చిన్నారులకు 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.
కార్యక్రమంపై విస్తృత ప్రచారం అవసరమని పేర్కొన్న కలెక్టర్, దేవాలయాలు, మసీదులు, చర్చిలతో పాటు ప్రధాన కూడళ్లలో ఆటో అనౌన్స్‌మెంట్లు చేయాలని, కేబుల్ టీవీ ప్రచారం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఏఎన్ఎంలను వినియోగించి అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులందరికీ చుక్కలు వేయించాలని సూచించారు. ముందుగానే తల్లిదండ్రులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.
గ్రామాల్లో టామటామ్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పంచాయతీ సెక్రటరీలతో సమన్వయం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సచివాలయ సిబ్బంది, వైద్య అధికారులు, మహిళా సంఘాలు, ఎన్జీవోలు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.
ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రయాణించే చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు.
సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిపిఓ భాస్కర్, డీఈవో సుధాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఐఎంఏ ప్రతినిధులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగుపడాలి - కలెక్టర్ డా. ఏ. సిరి

## వార్డులు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఏజెన్సీలకు ఆదేశాలు -నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన

## ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ 100% తప్పనిసరి -ఈ హెచ్ ఆర్ లో జనవరి 5 నాటికి 90% పురోగతి సాధించాలి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. ఆస్పత్రి వార్డులు, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీలకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల పారిశుద్ధ్య నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందని తెలిపారు. ఈ వ్యవస్థలో గణనీయంగా ప్రతికూల స్పందనలు వస్తుండటంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పారిశు ధ్యాన్ని మెరుగుపరచడంలో విఫలమైతే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.కలెక్టర్ కీలక సూచనలు ఇలా ఉన్నాయి.పారిశుద్ధ్య కార్మికుల హాజరు శాతం 100% ఉండాలి.రోగుల నుండి డబ్బులు అడిగే ఘటనలు అసలు జరగకూడదు.పారిశుద్ధ్య కార్మికులకు అందించే మెటీరియల్ నాణ్యతతో ఉండాలి.వేతనాలు ఆలస్యం చేయకుండా చెల్లించాలి.ఏజెన్సీల పనితీరు రికార్డులను జీజీహెచ్ అధికారులు సక్రమంగా నమోదు చేయాలి.
ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్‌లో పారిశుధ్య కార్మికులు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ నమోదు చేయడం లేదని సమాచారం అందడంతో, సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్‌కు ఆదేశించారు. వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికుల అటెండెన్స్‌ను ప్రతిరోజూ నివేదికగా పంపాలని కూడా సూచించారు.
అదేవిధంగా సిహెచ్సీల్లో డెలివరీలు, సర్జరీలు, ఈ హెచ్ ఆర్ పనితీరును వేగవంతం చేసి జనవరి 5 నాటికి 90% లక్ష్యాన్ని చేరుకోవాలని ఆమె ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు ఎట్టి పరిస్థితుల్లోనూ 100% ఉండాలని పునరుద్ఘాటించారు.
సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టం రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి

## వై.మధు సూధన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**అనంతపురం వ్యవసాయం, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో శుక్రవారం పీఏబీఆర్ కుడి కాలువ గండిని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. రైతుల ద్వారా ఏమేరా నష్టం వాటిల్లిందని చంద్ర, రామాంజ నేయులు తెలుసుకున్నారు. బోరు బావులు పైపులు కంది పంట, వేరుసెనగా సుమారు 30 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఒక్కసారిగా సంవత్సరం వదిలే నీటి కన్నా దానికన్నా ఎక్కువ వదలడం వల్ల పీఏబీఆర్ కాలువ తెగిపోవడం జరిగింది రైతులకు సాగు చేసుకునే పరిస్థితిలో లేని విధంగా పంట నేల కొట్టుకుపోవడం జరిగిందని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు రైతులకు సాగు చేసుకునే విధంగా రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే కాలువ గండిని త్వరగా పూడ్చి చెరువులకు నీరు ఇచ్చే విధంగా తోడ్పడాలని కోరారు.

## రైతు సమస్యలపై మాజీ ఎమ్మెల్యే జేఎమ్ఆర్ కదిలిస్తేనే అధికార యంత్రాంగం కదిలింది



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
పత్తి–అపరాల కొనుగోళ్లలో జరుగుతున్న లోపాలను వెలికి తీస్తూ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు చేసిన నిలదీత తర్వాతే ప్రభుత్వ వ్యవస్థ కదలికలోకి వచ్చిందని స్థానిక నాయకులు ధ్వజమెత్తారు. నందిగామ, కంచికచర్ల మార్కెట్ యార్డులను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి కొనుగోలు వ్యవస్థ లోని వైఫల్యాలను ఎత్తిచూప డంతో అధికారులు అప్రమత్తమ య్యారని వారు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే స్పందించిన తర్వాతే ముఖ్యమంత్రి కిసాన్ కపాస్ యాప్‌లోని సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని, అలాగే పత్తి కొనుగోలు అంశంపై కేంద్రానికి లేఖ సిద్ధం చేయాలని ఆదేశించారని నాయకులు గుర్త చేశారు. అంతేకాకుండా ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి పత్రికలు కూడా రైతుల సమస్యలను మాజీ ఎమ్మెల్యే ప్రస్తావన తరువాతే ప్రచురించాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ కాలంలో జగన్మోహనరావు చేసిన కృషి వల్లనే సుబాబులకు గిట్టుబాటు ధర లభించిందనే విషయాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని వారు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కంచికచర్ల మార్కెట్ యార్డులో ఎంత పత్తి, అపరాలు కొనుగోలు జరిగాయో చైర్మన్ సమాధానం చెప్పలేకపోవడం వారి అజ్ఞానాన్ని వెల్లడించిందని విమర్శించారు. రైతుల సమస్య లపై స్పందించాల్సిన ప్రస్తుత ఎమ్మెల్యే ఎక్కడో కనిపించరని, ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మార్తా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గుడేటి శ్రీనివాసరావు,నందిగామ మండల అధ్యక్షులు మంచాల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు %హచీ% ప్రసాద్, కంచెటి లక్ష్మినారాయణ, గడిపూడి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## నందిగామలో 20న హిందూ సమ్మేళనం: భారీ ఏర్పాట్లు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ ఆర్ఎస్ఎస్ శతజయంతి సందర్భంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమైక్యత ర్యాలీలలో భాగంగా ఈ నెల 20న నందిగామ మార్కెట్ యార్డ్‌లో జరగనున్న హిందూ మహా సమ్మేళనానికి ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతి హిందూ బంధువు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని హిందూ సమైక్యవాదులు కొమరగిరి వాచస్పతి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రామాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో వాచస్పతి మాట్లాడారు. దేశ నలుమూలల హిందూ మతస్తులు సమన్వయంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ పలువురు కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ సమాజానికి అండగా ఉంటోందని తెలిపారు.కులాలను అతీతంగా ప్రతి ఒక్క హిందూసోదరసోదరీమణులు సమ్మేళనానికి రావాలని కోరారు. కమలానంద భారతి స్వామి, సుగుణానంద స్వామి, పలువురు మేధావులు, ఆధ్యాత్మిక గురువులు, మహర్షులు ఈ సభకు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సమావేశంలో హిందూ సమైక్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువనేత గుమ్మనూరు ఈశ్వర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు



**గుత్తి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి అడ్వాన్స్ బర్త్డే విషెస్ తెలిపిన కొనకొండ్ల సూరి గుత్తి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ సుంకన్న ఆర్.ఎం.పి డాక్టర్ జావేద్ ఎస్ ఎస్ పల్లి రాజా 17 వ వార్డు ఇంచార్జ్ ఎస్ ఎం భాష 16వ వార్డు సరోజ బూత్ కన్వీనర్ కొనకొండ్ల సూరిబాబు కొలిమి నిజాం కొనకొండ్ల సుధాకర్ కె ఎస్ ఎస్ నెంబర్ కొనకొండ్ల సురేంద్ర మరియు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కంచికచర్లలో పబ్లిక్ బ్లాక్ హెల్త్ యూనిట్‌కు శంకుస్థాపన

### 62 లక్షల రూపాయల వ్యయం తో నిర్మాణం ప్రారంభం

### - ప్రజా ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తామని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల పట్టణంలో ఆరోగ్య సేవలను మెరుగుపరచే దిశగా మరో కీలక అడుగు పడింది. 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా 62 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే పబ్లిక్ బ్లాక్ హెల్త్ యూనిట్ భవనం నిర్మాణానికి శు క్రవారం శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ హెల్త్ యూనిట్ పూర్తయిన తర్వాత కంచికచర్ల, పరిసర గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకుప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంతా లకు అత్యవసర వైద్యవసతులు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు అవసరమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ కమిటీలఉపాధ్యక్షులు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వెల్లంకిలో ప్రజాదర్బార్ సందడి

### - వినతులు స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య








**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు, డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం జనసంచారం నడుమ జోరుగా సాగింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య హాజరై ప్రజల నుండి నేరుగా వినతులుస్వీకరించారు. గ్రామస్తులు తాగునీరు,రహదారి మరమ్మతులు, విద్యుత్ అంతరాయం, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సౌమ్య “కూటమి పాలనలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం. అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రతి వినతిపై జవాబుదారీతనం చూపాల్సిందే” అని అధికారులు స్పష్టం చేశారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభ్యర్థనలు, సూచనలు పంపించారు. వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడి స్పందించిన ఎమ్మెల్యే సౌమ్యకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, శాఖాధికారులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# చింతలపూడి పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### - దేవినేని ఉమా విజ్ఞప్తి

**ఎన్టీఆర్ జిల్లా మంగళగిరి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళగిరి మెట్ట ప్రాంత రైతుల భవితవ్యాన్ని మార్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని అత్యవసర ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడిని కోరుతూ మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసి ఈ ప్రాజెక్టు ప్రాధాన్యత, లాభాలను విపులంగా వివరించారు.
దేవినేని ఉమా మాట్లాడుతూ%ౌ% చింతలపూడి పథకం మెట్ట రైతుల ఎన్నో దశాబ్దాల నాటి కల అని, గోదావరి జలాలు చేరితే ప్రాంతంలో సాగునీటి సమస్యలు



శాశ్వతంగా తొలగి సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి కృష్ణా, గోదావరిజిల్లాల్లో 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 మండలాల 25 లక్షల మందికి త్రాగునీరు అందబోతుందని గుర్తు చేశారు.

గత టిడిపి ప్రభుత్వం ఈ భారీ పథకానికి శంకుస్థాపన చేసి వేగంగా పనులు ప్రారంభించి నప్పటికీ, తరువాత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి, నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పూర్తిగా నిలిచిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి వరకు ప్రభుత్వం రూ.4,170 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. దేవినేని ఉమా ప్రస్తావించిన అంశాలను సీఎం చంద్రబాబు శ్రద్ధగా విని స్పందించారు. చింతలపూడి ప్రాజెక్టు రైతుల సంక్షేమానికి, ఆర్థిక ప్రగతికి అత్యంత కీలకమని అంగీకరించిన ఆయన, గత ప్రభుత్వ అనర్హత వల్ల ఏర్పడ్డ అడ్డంకులను తొలగించి పథకాన్ని తిరిగి ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధి, నీటి వనరుల సద్వినియోగంలో చింతలపూడి ప్రాజెక్టు ప్రధాన పాత్ర పోషిస్తుందని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

# పెనుగంచిప్రోలు మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వానం

### సంవత్సరకాలంగా ఇదే దుస్థితిలో రోడ్లు

### ఈ రోడ్లు కాస్త పట్టించుకోండి సారో అంటూ అధికారులకు ప్రజలు, ప్రయాణికుల మొర

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు మండలంలో సంవత్సరం పైబడి పాడైపోయి ఉన్న గుమ్మడిదుర్రు నుండి అనిగండ్లపాడు మీదుగా పెట్రోల్ బంక్ వరకు, అలాగే పెనుగంచిప్రోలు నుండి వేమవరం వెళ్లేదారిలో కాలువ కట్ట నుండి వేమవరం వరకు, ముచింతల రోడ్డు, ముళ్లపాడు రోడ్ల దుస్థితిని గూర్చి అధికారులు మర్చిపోయారేమో అనిపిస్తుంది.గత సంవత్సరం వరదల సమయంలో వచ్చిన వరద ప్రవాహానికి రోడ్లన్నీ తీవ్రంగా కొట్టుకొని పోయాయి. అయితే వాటికి తాత్కాలికంగా వాహనాలు తిరిగేలా మట్టి రోడ్లను ఏర్పాటు చేశారు కానీ నిత్యము ఈ రోడ్లపై ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో కొన్ని చోట్ల అయితే అడుగు లోతు గుంటలు పడి నాలుగు చక్రాల వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రాణ సంకటంగా మారింది. అయితే మళ్ళీ ఈ సంవత్సరం వచ్చిన వరదకు ఆ రోడ్లు



ఇంకాస్త పాడైపోయి ఈ పరిస్థితి ఇంకాస్త ఎక్కువైంది నిత్యము రద్దీగా ఉండే ఈ రోడ్లపై ప్రయాణికులు ఇంత ఇబ్బందిపడుతున్న ఇంతకాలంగా ఈ రోడ్లు మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంపై ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ఎందుకు నిర్లక్ష్యానికి గురవుతున్నాయా? అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులు కొరకై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నిధులను నియోజకవర్గంలోని రెండు రోడ్ల నిర్మాణాల కొరకు ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూనే వాటితో పాటు నిత్యం రద్దీగా ఉంటూ ప్రాణ సంకటంగా మారిన పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు, ముచింతల గుమ్మడిదూరు అనిగండ్లపాడు రోడ్డు అలాగె పెనుగంచిప్రోలు పాత వేమవరం రోడ్లపై కూడా దృష్టిని సారించాలని అధికారులను ప్రయాణికులు బలంగా కోరుతున్నారు

## అదుపుతప్పి వాటర్ ప్లాంట్ లోకి దూసుకెళ్లిన లారీ లక్షల్లో ఆస్తి నష్టం.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 12 రిపబ్లిక్ డే**
వైయస్సార్ కడప చెన్నై జాతీయ రహదారిలో ఉన్న వాటర్ ప్లాంట్ లోనికి చెన్నై నుండి వైయస్సార్ కడప జిల్లా వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి గురువారం అర్ధరాత్రి వాటర్ ప్లాంట్, కూల్ డ్రింక్స్ షాప్ లోనికి దూసుకెళ్లింది. ఈ సంఘటన రైల్వే కోడూరు మండలం జాతీయ రహదారిని అనుకుని ఉన్న వై కోట కనెక్టివిటీ రోడ్డు దగ్గర గురువారం అర్ధరాత్రి జరిగింది అక్కడే వాటర్ ప్లాంట్లో ఓపక్కన నిద్రిస్తున్న వ్యక్తి ప్రమాదం నుండి బయటపడ్డాడని వాటర్ ప్లాంట్ యజమాని తెలియజేశారు అతివేగమే ఈ ప్రమాదానికి కారణం అని ఈ ప్రమాదం వల్ల వాటర్ ప్లాంట్ ఆటో కూల్ డ్రింక్ షాపుపలు విలువైన సామాన్లు కెమికల్స్ పూర్తిగా దెబ్బ తిన్నాయని 7 లక్షల్లో ఆస్తి నష్టం సంభవించిందని యజమాని చంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు అదుపుతప్పి వాటర్ ప్లాంట్ కూల్ డ్రింక్ షాపుల లోకి లారీ దూసుకెళ్లడంతో పక్కనే ఉన్న ఆటో , ఫ్రిజ్ లు , కూల్ డ్రింక్స్ తినుబండారాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు చెన్నై నుంచి కడప వైపు లారీ వస్తున్నదని జరిగిన ఘటనలో లారీ బ్రేక్ ఫెయిల్ అవ్వడం వల్లనే లారీ సైడ్ అయ్యి షాపుల్లోనికి కుదూసుకెళ్లిందని డ్రైవర్ తెలిపాడు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు

# నందిగామలో ఎమ్మెల్యే తాతయ్య ప్రజా దర్బార్

## : సమస్యలకు తక్షణ పరిష్కారం హామీ

**నందిగామ డిసెంబర్12 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం కొండూరు గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించబడింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించడమే దర్బార్ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 24 అర్జీలు స్వీకరించబడ్డాయి:

రెవెన్యూ శాఖ – 05
ఏపిఎస్ ఆర్టిసి – 01
విద్యుత్ శాఖ – 02
ఆర్ డబ్ల్యూ ఎస్ – 04
ఆర్ అండ్ బి – 02
హౌసింగ్ – 02
ఫైనాన్స్ – 07
ఇరిగేషన్ – 01






ఎమ్మెల్యే తాతయ్య ప్రతి అభ్యర్థిని వ్యక్తిగతంగా కలసి సమస్యలను వినడం ద్వారా వెంటనే పరిష్కార చర్యలు చేపట్టారు. ముఖ్యంగా మున్నేరు పోలంపల్లి ప్రాజెక్ట్ ఆనకట్ట నిర్మాణం వేగవంతం చేయాల్సిన అవసరాన్ని రైతులు హైలైట్ చేశారు. ప్రాజెక్ట్ కోసం 23 కోట్లు అవసరం, టెక్నికల్ ఆమోదం పొందినదని, కానీ ఆర్థిక సమస్యల కారణంగా ఫైల్ ఫైనాన్స్ శాఖలో పెండింగ్‌లో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, నిర్మాణం ప్రారంభం అయ్యేలా చర్యలు తీస్తానని హామీ ఇచ్చారు.
అలాగే, ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు వంటి సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవడం జరిగింది. ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల కోసం సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి, ఎక్కువ భాగం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

ఈ కార్యక్రమం లో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వర రావు, వివిధ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతేకాక, దాములూరు, కొణతమాత్మకూరు, మాగల్లు, రామిరెడ్డిపల్లి, రుద్రవరం గ్రామాల ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు.

# మాజీ ఎమ్మెల్యే విమర్శలపై టీడీపీ ఖండన

## "పీపీపీ దుష్ప్రచారం-స్థాయి మర్చిన రాజకీయాలు"

**కళాశాలల నిర్మాణాలను అర్ధాంతరంగా వదిలింది గత ప్రభుత్వమే**

**పీపీపీతో పేదలకు ఉచిత వైద్యంవిద్య అందుతుందని స్పష్టం**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామలో టీడీపీ నాయకత్వ ఘాటైన స్పందన**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంపై నిన్న మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు చేసిన విమర్శలను నందిగామ టీడీపీ నాయకత్వం తీవ్రంగా ఖండించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్య పద్ధతులు కానని, అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నం జరుగుతోందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
"తమ వైఫల్యాల్ని కప్పిపుచ్చేం దుకే దుష్ప్రచారం" టీడీపీ నేతల వివరాల ప్రకారం17 మెడికల్ కాలేజీల



నిర్మాణానికి గత ప్రభుత్వం కేటాయించిన ?8,480 కోట్లలో కేవలం ?1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం, మిగతా నిధులను ఇతర పనులకు మళ్లించడం వల్ల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆరోపించారు. "గతప్రభుత్వ పనితీరుతో వెళ్లి ఉంటే ఈ కళాశాలలు పూర్తవడానికి కనీసం 2023 సంవత్సరాలు పట్టేది. పేదలకు వైద్యం, యువతకు వైద్య విద్య అందుబాటులోకి రాకుండా ఆలస్యం చేసింది ఇదే ప్రభుత్వమే" అని టీడీపీ నాయకులు విమర్శించారు.
"నిజమైన ప్రైవేటీకరణ చేసిందెవరు?"
వైద్య విద్యలో ప్రభుత్వ సీట్ల ఫీజులను ?12 లక్షల నుంచి ?20 లక్షలకు పెంచిన 'సెల్ఫ్ ఫైనాన్సింగ్' మోడల్‌ను గత ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తుచేశారు. "అది నిజమైన ప్రైవేటీకరణ. ఇప్పుడు పీపీపీపై అబద్ధాలు చెప్పడం నిస్సిగ్గు రాజకీయమే" అని నేతలు వ్యాఖ్యానించారు.
పీపీపీతో లభించే ప్రయోజనాలు
ప్రభుత్వం స్పష్టంచేసిన పీపీపీ విధానం వివరాలను టీడీపీ నేతలు మీడియాకు తెలియజేశారు:
కళాశాలలు 100% ప్రభుత్వ యాజమాన్యంలోని వారేనని సీట్లలో 50%పేదమధ్యతరగతి విద్యార్థులకు పూర్తిగా ఉచితమని,
ఆసుపత్రులలో 70% బెడ్లు ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచిత చికిత్స కోసం కేటాయించనున్నారని,
ఆలస్యాలను నివారిస్తూ ఆధునిక మౌలిక వసతులను వేగంగా పూర్తి చేసే ప్రయత్నమని చెప్పారు.
"పీపీపీ అంటే ప్రజల భాగ స్వామ్యం ప్రైవేటీకరణ కాదు"
ప్రజల ఆరోగ్యం, విద్యను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు. పీపీపీ విధానంపై చేస్తున్న విమర్శలు ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో లేనివేననిఅర్థమవుతోందన్నారు.

# ఆరోగ్య సంరక్షణ రంగం.. ఫార్మసీ విద్యార్థులు కీలకం

**- ప్రొఫెసర్ డా.ఎస్.చంద్రమోహన్ రెడ్డి -ప్రభాత్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఫ్రెషర్స్ డే**

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-**
ప్రజల ఆరోగ్య సంరక్షణ రంగంలో ఫార్మసీ విద్యార్థుల పాత్ర కీలకమని జేఎన్టీయూ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్. ఎస్. చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బండి ఆత్మకూరు మండలంలోని పార్నపల్లి సమీపంలో గల ప్రభాత్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ప్రభాత్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, పౌండర్ డాక్టర్ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఫార్మసీ విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. ఆస్పత్రులు, రిటైల్ ఫార్మసీలలో ప్రత్యక్ష అనుభవం ఎంతో






అవసరం అని విద్యార్థులకు సూచించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జాతీయ నిర్మాణ సంస్థలు భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఫార్మసీ రంగంలో అనేక విప్లవాత్మక పరిశోధనలు చేసి కొత్త కొత్త ఔషధాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నారన్నారు. దీంతో ఫార్మసీ విద్యార్థులు వాటి జీవక్రియల మీద పూర్తి జ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఫార్మసీ విభాగంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సారధి బాబు, కళాశాల ప్రిన్సిపల్ రాఘవ సారధి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అటల్-మోడీ సుశాసన బస్ యాత్ర ప్రారంభం

**డిసెంబర్ 11-25 వరకు రాష్ట్రవ్యాప్తంగా వాజపేయి శతజయంతి వేడుకలు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 12)**
మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుశాసన బస్ యాత్రను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా 20 వాజపేయి విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. కర్నూల్లో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ సభలో మాట్లాడుతూ
వాజపేయి పాలనలో దేశం విప్లవాత్మక మార్పులను చూసిందని మాధవ్ గుర్తుచేశారు. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి తేవడం, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రారంభించడం వాజపేయే తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలని పేర్కొన్నారు.
దేశాన్ని ప్రపంచం ముందుకు తీసుకెళ్లిన పరమాణు పరీక్షలు, పాకిస్థాన్‌పై విజయాన్ని సాధించిన కార్గిల్ యుద్ధం వాజపేయి నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని అభివర్ణించారు.
దేశ అభివృద్ధికి మార్గదర్శకుడైన వాజపేయి సిద్ధాంతాలను 27 రాజకీయ పార్టీలు అనుసరిస్తున్నాయని, రాష్ట్రంలో అనుబంధ పార్టీల సహకారంతో బిజెపి మరింత బలపడుతోందని తెలిపారు. వాజపేయి శతజయంతిలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పార్టీ బలపరిచేందుకు పనిచేస్తామని చెప్పారు.
ప్రతి జిల్లాలో వాజపేయి విగ్రహాలు ఏర్పాటు చేసి, ఆయన సేవలను నేటి తరం తెలుసుకునేలా చేయడం అవసరమని మాధవ్ పేర్కొన్నారు.
"ఆలయన్స్ పార్టీల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది" అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు పాణ్యం ఎమ్మెల్యే గారు చెరుతారెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు వాల్మీకి చైర్పర్సన్ బుజ్జమ్మ శ్రీశైలం బోర్డు డైరెక్టర్ రేఖ గౌడ్ పాల్గొన్నారు

# 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన వైఎస్ఆర్సిపి నాయకులు.

**ఓబులవారిపల్లి డిసెంబరు 12 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం అనంత రాజంపేట పంచాయతీ రామాయపాలెం లో 30 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు పరిశీలించారు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యులు



శ్రీనివాసులు సహకారంతో 30 లక్షల జిల్లా పరిషత్ నిధులతో జరుగుతున్న కల్వర్టు సిసి రోడ్డు అభివృద్ధి పనులను రైల్వేకోడూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు జనార్దన్ రాజు, బండారు మల్లికార్జున, వార్డు మెంబర్ మాధవ, పాలెం కోట రత్నమ్మ చంద్రతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన సందర్భంగా బేబీ కిట్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు.

**గుత్తి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి, గుత్తి మండలాల ఇంచార్జ్ యువనేత గుమ్మ నూరు ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా శుక్రవారం ఆసుపత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన



ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలిసి గుత్తి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు బేబి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన, సీనియర్ నాయకులు లాయర్ సోము,ఎచ్. ఎం.రసూల్ మాట్లాడుతూ గుమ్మనూరు కుటుంబం సేవా స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.గుమ్మనూరు ఈశ్వర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యంతో ఉంటూ ప్రజలకు విస్తృతంగా సేవలు అందించే శక్తి భగవంతుడు కల్పించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన, సీనియర్ నాయకులు లాయర్ సోము,ఎచ్.ఎం.రసూల్,కోనంకి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్,జాఫరుల్లా, వలి,ఎస్సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ గోపాల్,బండగేరి రవి,వెంకట్ ,ఈరన్న గౌడ్,దాదు,సూరి,ఖదీర్,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్,జిలాన్, పోతుల అరవింద్ యాదవ్,మహిళా నాయకురాలు సునీత మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాలను జిల్లా కేంద్రానికి



**గుత్తి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాలను శుక్రవారం పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి,గంగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద నుంచి జిల్లా కేంద్రానికి తరలించే కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి హాజరై జెండా ఊపి బైక్‌ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి గాంధీ సర్కిల్ మీదుగా బీసీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు.జైజగన్, జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి,మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమం – కోటి సంతకాల సేకరణలో భాగంగా గుంతకల్ నియోజకవర్గంలోని ప్రజల నుండి సేకరించిన "60,000వేల" పైగా సంతకాల పత్రల వాహనాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి పంపించడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ర్యాలీ చేపట్టడం తోనే తెలుసుకొని ప్రభుత్వం దిగివచ్చి ఇప్పటికైనా నిర్ణయాన్ని మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన నాయకులు భవాని ప్రసాద్ ను పరామర్శించిన విమల భాను

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణందుర్గాపురం కు చెందిన జనసేన నాయకులు ఆవాల భవాని ప్రసాద్ కు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయ్యింది, హాస్పిటల్ నందు సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చారన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహం కి వెళ్లి పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను.



# నందిగామలో ఘనంగా అభిషేక ఆరాధన మహోత్సవాలు


## - ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ**
**డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డులో గ్రేస్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేక ఆరాధన మహోత్సవాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. పాస్టర్ తంగిరాల రాజశేఖర్ బాబు, సిస్టర్ రత్నజ నేతృత్వం లో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ




విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "సమాజంలో శాంతి, స్థిరత్వం, పరస్పర ప్రేమను పెంపొందించేం దుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అవసరం. చర్చి సంస్థలు, మతపెద్దలు చేస్తున్న సేవాభావం అభినందనీయం" అనిఅన్నారు. కార్యక్రమంలో విశేష సంగీతా రాధన, ప్రార్థనలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట సునీత, సంఘ పెద్దలు, దైవసేవకులు, కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోడూరు, ఓబులవారిపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత.




**ఓబులవారిపల్లి డిసెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.**
నేడు రైల్వే కోడూరు టౌన్, కోడూరు రూరల్ మరియు ఓబులవారిపల్లి మండలాల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి ప్రియదర్శన్ రెడ్డి శుక్రవారం తెలియజేశారు, ఈ రెండు మండలాల్లో తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఈ ప్రాంతాల లైన్మెన్లు విద్యుత్ లైన్లను తనిఖీ చేసి ప్రాబ్లంస్ ఎక్కడ ఉన్నాయో కనుగొనడం జరిగిందని వాటిలో భాగంగా చెట్ల తొలగింపు, విద్యుత్ ఉప కేంద్రాల మరమ్మత్తులు జరుగుతుండడంతో తాత్కాలికంగా విద్యుత్ నిలిపివేయడం వల్ల రైతులకు ప్రజలకు అంతరాయం ఏర్పడుతుండటంతో ముందు జాగ్రత్తగా పత్రికలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. ప్రియదర్శన్ రెడ్డి తెలిపారు. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పునరుద్ధరించడం జరుగుతుందని,ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నగరడోన లో 10 లక్షల సిసి రోడ్డు మంజూరు




**చిప్పగిరి, డిసెంబర్, 12,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో పది లక్షల సిసి రోడ్డు మంజూరు అయిందని సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప తెలిపారు, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశం మేరకే ఈ రోడ్డు మంజూరు అయిందని ఇంచార్జ్ గారికి కృతజ్ఞతలు అని తెలిపారు, శుక్రవారం పంచాయతి కార్యదర్శి సిసింద్రీ తో రోడ్లు లేని కాలనీలను సందర్శించి పరిశీలించారు, త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని గ్రామ ప్రజలకు తెలిపారు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సొట్టన్న గారి నాగార్జున, గొల్ల రామకృష్ణ, కమ్మ సీన, గొల్ల పంపావతి, కోట్ల వెంకటేష్, ఎర్ర సజ్జప్ప, యోగానంద, సొట్టన్న గారి నాగన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి సీనియర్ నాయకులు





**గుత్తి డిసెంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు గుత్తి టిడిపి సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంచి మంచి పదవులు అందుకోవాలని మనసారా కోరుకుంటూ గుత్తి టిడిపి సీనియర్ నాయకులు చెర్లోపల్లి పీట్ల చిరంజీవి వి హనుమంతు వి నాగరాజు

## సాయిపేటలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



**ఆందోల్ ప్రతినిధిడిసెంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలంలోని సాయిపేట గ్రామంలో శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, గ్రామంలో ఉన్న ప్రాథమిక అవసరాల గురించి తెలుసుకున్నారు.
గ్రామంలో డ్రైనేజీ, రహదారులు, త్రాగునీటి వంటి పలు అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, బీజేపీ సర్పంచ్ అభ్యర్థి వాటిని గమనించారు.గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలనే అభిప్రాయాన్ని ,ప్రజల సూచనలు, అవసరాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం




**ఓర్వకల్ ప్రతినిధి,**
**డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఓర్వకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వికలాంగుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, వారి హక్కులు మరియు సౌకర్యాలపై మండల అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘ ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

## మనోభావాలను దెబ్బ తినే విధంగా మాట్లాడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి.

### పోలంరెడ్డి, దళిత సంఘాలు డిమాండ్.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.**
మాలల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి అరుంధతి వాడకు చెందిన హరి అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని, శుక్రవారం రాజంపేట అడిషనల్ ఎస్పీ కి రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున, మరియు పలు దళిత సంఘాలు వినతి పత్రం సమర్పించరు, ఈ సందర్భంగా అన్ని దళిత సంఘాల నాయకులు అడిషనల్ ఎస్పీని డిమాండ్ చేశారు, బ్రాహ్మణపల్లి కి చెందిన హరి ఎస్సీ వర్గీకరణలో మా వంతు వాటా మాకు ఇవ్వమని ఎస్సీ మాలల వర్గాలను అసభ్య పదజాలంతో దూషించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అభ్యంతరకరమని మాలలు మనోభావాలను దెబ్బతీయటమేనని ఈ చర్య ఐక్యమత్యాన్ని దెబ్బతీస్తుందని సమాజంలో అసాంఘిక చర్యలు ప్రేరేపితం ఉత్పన్నమయ్యే విధంగా ఉన్నాయని



వారు ఆరోపించారు సమాజంలో దళితులు ఐక్యమత్యంగా తలెత్తుకు తిరిగేలా వ్యాఖ్యలు చయాలెగాని ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు తగవని దళిత నాయకులు హితవు పలికారు ఇలాంటి వ్యక్తిని అదుపులోకి తీసుకుని చట్టపరంగా చర్యలు తీసుకొని దళితులలో చీలిక తెచ్చే విధంగా వ్యవహరించిన ఈ మూరు?డిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తగు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మాల, మాదిగల మధ్య అనైక్యత చోటుచేసుకుని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున పోలీస్ యంత్రాంగం ఈ విషయమై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు ఉపాధ్యక్షుడు లింగంరాజు, సీనియర్ నాయకులు పెనుబాల నాగసుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి రాము, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మ ఎల్లయ్య, అంబేద్కర్ సేవా సమితి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొరముట్ల వెంకటసుబ్బయ్య, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సీనియర్ నాయకులు శేఖర్,దళిత కళాకారుల సంఘం రాష్ట్ర నాయకుడు కాకి చంద్రమోహన్, రాజంపేటదళిత నాయకులు భాస్కర్,శీను, పాపయ్య తదితరులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలు సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉలిందకొండ గ్రామంలో సీసీ రోడ్లు ప్రాథమిక ఆరోగ్య" కేంద్రం

## నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం కల్లూరు మండలం ఉలింద కొండ గ్రామంలో సీసీ రోడ్లు,మరియు గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్" భవనం ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ ఆంజనేయులు,ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి,మండల అధికారులు ఆర్ అండ్ బి డీఈ రఘురామ్ రెడ్డి, పీఆర్ డీఈ నాగిరెడ్డి, వైద్యశాఖ అధికారులు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చింతా సురేష్ బాబు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లురామాంజనేయులు,మంజునాథ్, ఉప్పర రామ గిడ్డయ్య ,సింగిల్ విండో ప్రెసిడెంట్ లు ఉలిందకొండ ఈవీ రమణ,పర్ల శేఖర్,మండల నాయకులు మాదేశ్,పల్లె ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వాకటి మాధవి, తడకనపల్లి సర్పంచ్ సహరాబి, ఉలిందకొండ గ్రామ సర్పంచ్ సుంకులమ్మ,నాయకులు కరీం,శ్రీకాంత్,మరియు వివిధ శాఖల అధికారులు,సచివాలయం ఉద్యోగులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శకునాల గ్రామంలో పింఛన్ అవకతవకల రామకృష్ణ గౌడ్ ఫిర్యాదుకు ఎంపీడీవో స్పందన



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారంఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో మంగలి చిన్న మద్దమ్మ భర్త ఉన్న కూడా భర్త లేదు అని రేషన్ కార్డులో ఆధార్ కార్డ్ లో బర్తది లేకుండా ఆమె అధికారులను మోసం చేసి ఆ విషయం తెలియకుండా చనిపోయినాడు అని గత ఎనిమిది సంవత్సరాల నుండి 200 పింఛన్ నుండి 4000 పింఛను తీసుకుంటుంది,మంగలి చిన్న మద్దమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇంకా బతికే ఉన్నాడు అయినా కూడా అధికారులు ఆమెకు ఏ విధంగా పింఛను ఇస్తున్నారు అని శకునాల గ్రామ ప్రజలకు తెలియడం లేదు శకునాల గ్రామంలో వికలాంగులు మూగివాళ్లు చెవిటి వాళ్లు 60 సంవత్సరాలు దాటిన ముసలి వాళ్లు ఉన్నారు కానీ వారికి పింఛన్ రావడం లేదు, మంగళ చిన్న మద్దమ్మకు మాత్రం అధికారులు పింఛన్ ఇస్తున్నారు, ఆమె పింఛన్ ఐడి నెంబరు, 113354784, గత రెండు నెలల కింద శకునాల గ్రామ సచివాలయంలో సెక్రటరీకి ఫిర్యాదు పత్రం ఇచ్చినాముఅయినా కూడా ఆమెకు పింఛన్ వస్తుంది దీనిపై ఉన్నత అధికారులు స్పందించి ఆమె పింఛను తొలగించిగ్రామంలో ఉన్న అర్హులైన వారికి పింఛన్ ఇవ్వాలని శుక్రవారం రోజుఎంపీడీవో కి ఫిర్యాదుపత్రం సమర్పించారు శకునాలరామకృష్ణ గౌడ్ 7వార్డు నెంబర్ ఎంపీడీవో కి ఫిర్యాదు పత్రం సమర్పించారు, ఇచ్చిన వెంటనే ఎంపీడీవో శకునాల గ్రామపంచాయతీ సెక్రెటరీ కి ఫోన్ చేసి మంగలి మద్దెమ్మపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఎంపీడీవో స్పందించినందుకు 7 వార్డ్ నెంబర్ రామకృష్ణ గౌడ్ ఎంపీడీవో కి అభినందనలు తెలియజేయడం జరిగింది

## రిలయన్స్ కంపెనీ నిర్మించుకున్న కాంపౌండ్ వల్ల రహదారి రైతులు తీవ్ర ఇబ్బందులు మూడు గ్రామాల రైతులు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం,ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలోని ఎస్.ఆర్ నం.846-A/236/1Bలో 60 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లే బండి రహదారి రిలయన్స్ కంపెనీ నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ కారణంగా సన్నగిల్లిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట ధాన్యాన్ని గ్రామానికి తీసుకురావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ రహదారిని వెంటనే విస్తరించాలని ఓర్వకల్ ఎమ్మార్వో విద్యాసాగర్ కు గ్రామస్థులు వినతి పత్రం అందజేయడం జరిగింది . ఎమ్మార్వో స్పందించి వెంటనే వినతి పత్రంపై సైన్ చేసి బ్రాహ్మణ పల్లె సచ్చావాలయం సర్వేర్ ఉపేంద్ర కు వినతి పత్రం ఇవ్వమని ఎమ్మార్వో చెప్పారు రైతులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు

# ఖబడ్దార్ చంద్రబాబునాయుడు

### ప్రజా ఆస్తులను అమ్ముకోవాలని చూస్తే ఊరుకోం

### మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ హెచ్చరిక

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**
ఎద్దుల బండిపై వినూత్న ర్యాలీ కోటి సంతకాల వినతిపత్రాల అందజేత కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు భారీగా తరలు వచ్చారు. శింగనమల నియోజకవర్గంలో కోటి సంతకాల కార్యక్రమంనేటికీ పూర్తి అయింది. నియోజకవర్గ వ్యాప్తంగా 1,04,034 సంతకాల సేకరణ (లక్ష నాలుగు వేల ముప్పై నాలుగు). కోటి సంతకాల పత్రాల్ని జిల్లా పార్టీ కార్యాలయానికి పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సాకే శైలజానాథ్మాట్లాడారు. ప్రజా ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చంద్రబాబు చూస్తే వైయస్ఆర్ సీపీ చూస్తూ ఊరుకోదని మాజి మంత్రి డా. సాకే శైలజానాథ్ తీవ్ర స్థాయిలో మండిపాటు. బుక్కరాయసముద్రం వైయస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద నుంచి ఎద్దుల బండిపై వినూత్న ర్యాలీ చేపట్టారు. బైక్ ర్యాలీగా జిల్లా వైయస్ఆర్ సీపీ కార్యాలయానికి చేరుకున్న నేతలు, శ్రేణులు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి కోటి సంతకాల పత్రాలు అందజేశారు. వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల




సేకరణ చేపట్టామన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా హక్కుల కోసం కోటి సంతకాలు సేకరణ. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలకు వ్యతిరేకంగా నియోజకవర్గ వ్యాప్తంగా 1,04,034 సంతకాలు సేకరణ ఇప్పటికైన ప్రైవేటీకరణ ఆలోచన మానుకుని ప్రజల హక్కులను కాపాడాలని చంద్రబాబుకు హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు, అందులో 5పూర్తయ్యాయన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలనికూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. వెంటనే కూటమిఆలోచన మానుకోవాలని, ఈ దుర్మార్గ ఆలోచనలనుఅడ్డుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారన్నారు. కోటిసంతకాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ కు అందజేయనున్నారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే






నడపాలని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని చంద్రబాబు, పవన్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ఫుల్ స్టాప్ పెట్టాలని మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్"

### -సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



**నంద్యాల క్రైం, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)ష ను శుక్రవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్లు వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేశారు.

# నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఆరుగురు బాలలను రక్షించిన అధికారులు.

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)::** నంద్యాల జిల్లా అధికారుల అప్రమత్తతతో మరో పెద్ద బాల కార్మిక/మానవ అక్రమ రవాణా ఘటన బయటపడింది. బీహార్‌కి చెందిన నలుగురు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు బాలలను అనంతపురం, అనంతరం అక్కడి నుంచి బెంగళూరు పట్టణాల్లో పని కోసం తీసుకెళ్తుండగా శుక్రవారం రైలులో గుర్తించారు. గాజులపల్లి సమీపంలో నంద్యాల రైల్వే స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో బాలల అనుమానస్పద ప్రయాణాన్ని అధికారులు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. నంద్యాల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, బచ్పన్ బచావో ఆందోళన్, రైల్వే పోలీసులు, హెర్డ్స్ ఎన్జీవో సంయుక్తంగా బాలలను వారి ఏజెంట్ల నుంచి రక్షించారు. చిన్నారులను పని కోసం తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, ఈ రవాణా వలయంలో ఉన్న వారిని గుర్తించేందుకు దర్యాప్తును ప్రారంభించారు.తరువాత చిన్నారులను ఉమ్మడి కర్నూలు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచారు. తాత్కాలిక వసతి కోసం వారిని కడపలోని గవర్నమెంట్ చిల్డ్రన్ హెూమ్ ఫర్ బాయ్స్‌కు తరలించారు. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్. జుబైదా బేగం మాట్లాడుతూ పిల్లల పూర్తి వివరాలు, కుటుంబ నేపథ్య నివేదికలు వచ్చిన వారిని వారి స్వస్థలాలకు పంపించే ప్రక్రియ చేపడతామని తెలిపారు. "సంబంధిత జిల్లాల సీడబ్ల్యూసీలు విచారణ నివేదికల ఆధారంగా బాలలను తల్లిదండ్రులకు అప్పగిస్తాయి," అని ఆమె వెల్లడించారు.

ఈ రక్షణ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు పాటిల్ సంజీవ రెడ్డి, కె. మధు సుధాకర్, డీసీపీవో స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి యావరేజ్ వేజ్ రేట్‌ను అధిగమించి జిల్లా ర్యాంకును మెరుగుపర్చాలి

**పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను తక్షణమే అప్డేట్ చేయాలి**


**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**ఉపాధి హామీ పథకంలోని యావరేజ్ వేజ్ రేటును అధిగమించి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల పురోగతిపై ఎపిడిలు, ఎపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17, 18 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నందున, ఉపాధి హామీ బడ్జెట్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేసి జిల్లాను మెరుగైన ర్యాంకులో నిలపాలని ఎపీడీలను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అమలులో డోన్, ప్యాపిలి, బెక్, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు తక్కువ పురోగతి నమోదు చేశాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను వెంటనే అప్డేట్ చేసి సోమవారం నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. యావరేజ్ వేజ్ రేట్ విషయంలో కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ మండలాలు నిరుత్సాహకర ఫలితాలు సాధించాయని, సంబంధిత ఎపిడిలు ప్రత్యేక శ్రద్ధతో లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా క్యాటిల్ షెడ్స్, సోక్ పిట్స్, కంపోస్ట్ పెట్టెలు వంటి పనుల్లో వంద శాతం లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఢిల్లీలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్





నంద్యాల బ్యూరో, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నివాసంలో శుక్రవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, యూనియన్ రాష్ట్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర టీడీపీ, ఇతర పార్టీల పార్లమెంట్ సభ్యులు పి.సి. గడ్డిగౌడర్, విశ్వేశ్వర హెగ్డే కాగేరి, ఆదిత్య ప్రసాద్, ఉజ్వల్ దేవరావ్ నికమ్, దార్జీ షేరింగ్ లెప్చా, వినోద్‌భాయ్ చావ్డాలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులతో నా ఆహ్వానం మేరకు నా ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించే అవకాశం రావడం నా భాగ్యంగా భావిస్తున్నానని, నా ఆహ్వానం స్వీకరించి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కి విచ్చేసిన కేంద్ర మంత్రులు, తోటి పార్లమెంట్ సభ్యులకు, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# బ్యాంకర్లు రైతులకు ఆర్థిక సహకారం అందించాలి

**కేంద్ర-రాష్ట్ర పథకాల అమలుకు బ్యాంకర్లు చేయూతనివ్వాలి -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రైతులు, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగే లబ్ధిదారులకు బ్యాంకులు మరింత ప్రోత్సాహకరంగా రుణాలు మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్బీఐ ఎల్డిఒ నవీన్, నాబార్డ్ డిడిఎం కార్తీక్, డిసిసిబీ సీఈఓ రామాంజనేయులు, ఎల్డిఎం రవీంద్రకుమార్, లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.15,120.09 కోట్ల రుణ లక్ష్యాలు నిర్దేశించబడగా, ఇప్పటి వరకు రూ.10,518.67 కోట్లు మాత్రమే సాధించారని మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులోనే పూర్తి చేసేందుకు బ్యాంకులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ - ఆర్థిక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేందుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా పిఎం సూర్యఘర్ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 2,200 సౌర ఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామాలవారీగా లక్ష్యాలు నిర్దేశించి, బ్యాంకులు రుణాలు అందిస్తే జిల్లాలో 100 శాతం ఇళ్లకు సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తద్వారా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకు ప్రోత్సాహకం అందించే అవకాశం ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నప్పటికీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, %MSME%, సిసిఆర్సి రుణాల మంజూరు విషయంలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ వివరించారు. విద్యా, హౌసింగ్ రుణాలపై కూడా బ్యాంకర్లు దృష్టి పెట్టాలని సూచించారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పెచ్చెరువు, బైర్లూటి, నాగలూటి, హటకేశ్వరం ప్రాంతాల చెంచు ప్రజలకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సహాయం అందించాలని బ్యాంకర్లను సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్స్ సేవ వంటి పథకాల్లో 1,74,257 మంది లబ్ధిదారులకు ఈ%-%కెవైసీ పూర్తి కాకపోవడం వల్ల నగదు జమ కాలేదని, ఇప్పటి వరకు 36,317 మంది మాత్రమే పూర్తిచేసామని, ఇంకా 1,37,940 మంది లబ్ధిదారుల ఈ%-%కెవైసీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటి పూర్తి చేయడంలో బ్యాంకులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన గోదాములకు రహదారులు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనిపై బ్యాంకర్లు పెట్టుబడులు, రుణ సదుపాయాల రూపంలో దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.

**వ్యవసాయం, పశు సంవర్ధక-మత్స్య రంగాల పెట్టుబడి ప్రణాళిక.**

ఖరీఫ్ 2026, రబీ 2026%-%27 పంటల ఎకరాకు ఆర్థిక ప్రమాణాలు, అలాగే పశుసంవర్ధక మరియు మత్స్య రంగాలకు సంబంధించిన తలసరి పెట్టుబడి 2026%-%27 ప్రణాళికలు సమావేశంలో ఖరారు చేశారు.నాబార్డ్ డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన పోస్టర్లను బ్యాంకుల్లో ఏర్పాటు చేయడం ద్వారా అవగాహన పెరిగి, ఎక్కువమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగలరని తెలిపారు. అలాగే ఎఫ్పిఓలకు రుణ సదుపాయాలు అందిస్తే పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అనంతరం నాబార్డు టర్మ్ రుణాలకు సంబంధించిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి.. ఆ దిశగా అధికారులు కృషి చేయాలి

**ప్రతి అర్జీపై క్రమబద్ధమైన ఫాలోఅప్ చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) ద్వారా అందుతున్న ప్రజా విజ్ఞప్తులను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించడం తప్పనిసరి... అని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ (%ూ+=ూ%) సెల్ లో పిజిఆర్ఎస్ బృంద అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతి విజ్ఞప్తిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, సంబంధిత సమస్యకు సంబంధించిన పరిష్కారం అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల సంతృప్తి స్థాయి 82.27 శాతంగా నమోదైందని, ఈ శాతాన్ని మరింతగా పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు నాణ్యతపై పర్యవేక్షణ వుండాలని స్పష్టం చేశారు. సమావేశంలో పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు గ్రీవెన్సుల స్వీకరణ, పరిష్కార విధానం, ఆడిట్ ప్రక్రియల వివరాలను కలెక్టర్‌కు సమర్పించగా, ఆమె వాటిని శ్రద్ధగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. జిల్లాలో అర్జీల పరిష్కార విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు. అర్జీలను కేవలం మొక్కుబడి రీతిలో క్లోజ్ చేయడం కాకుండా, క్షేత్ర స్థాయిలో సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతర ఫాలోఅప్ చేయాలని టీమ్ సభ్యులకు ఆదేశించారు. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా పరిష్కారాలు ఉండాలని, ఈ దిశగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పీజేఆర్ఎస్

### తహశీల్దార్ పద్మావతి

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్): -** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మండల స్థాయిలో ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. పీజేఆర్ఎస్ కు సంబంధించి తహసిల్దార్ కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ లేదా జిల్లా అధికారులకు తెలియజేసేందుకు ఇకపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన అవసరం లేదని ప్రకటనలో తెలిపారు.ప్రజల సౌలభ్యం కోసం, ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులందరూ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. దీంతో ప్రజలు ఎలాంటి వ్యయ ప్రయాసలకు ఓర్చుకోకుండా, మీ సమస్యలను అర్జీల రూపంలో మండల కార్యాలయంలోని అధికారులకు నేరుగా సమర్పించనవలెనని తహశీల్దార్ కోరారు. ఇక్కడ పరిష్కారం కాకపోతే రెవెన్యూ డివిజనల్ అధికారి ఆత్మకూరుకు వెల్లవచ్చు అని వివరించారు. మీ సమస్య పరిష్కారం మా భాద్యత అని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోగలరనీ కోరారు. వీటితో పాటు పలు ప్రత్యామ్నాయ మార్గాలద్వారా కూడా అర్జీలు సమర్పించవచ్చునని తెలిపారు. మీ దగ్గరలోని సచివాలయంలో **pgrs.ap.gov.in (or) meekosam.ap.gov.in** ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవచ్చు అన్నారు.ప్రజలు సొంతంగా కూడా పీజేఆర్ఎస్ సిటిజెన్ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునన్నారు.1100 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేయడం ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవచ్చు అని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాలను ఉపయోగించుకుని మీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోగలరనీ కోరారు.

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణా ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్



**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణా కార్యక్రమాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (డి టి సి) ను సందర్శించారు.ఇటీవల ఎంపికై అనంతపురం జిల్లాకు కేటాయించబడిన 98 మంది స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు ( ఎస్ సి టి పి సి ) ఈ నెల 22వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శిక్షణా కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా సమగ్రంగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.శిక్షణార్థుల కోసం బ్యారక్‌లు, క్లాస్‌రూములు, పరేడ్ గ్రౌండ్, శారీరక శిక్షణ స్థలాలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత వంటి ప్రధాన విభాగాలను పర్యవేక్షించారు. మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శిక్షణార్థులు పొందే వసతి, తాగునీరు, భద్రత, వైద్య సదుపాయాలు వంటి ప్రధాన అంశాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.శిక్షణా కార్యక్రమాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా... క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన చర్యలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ మరియు డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ ఎస్సై శేషగిరి, మహిళా ఏఎస్సై నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**అవుకు డిసెంబర్ 12 రిపబ్లిక్ (న్యూస్)**అవుకు పట్టణానికి చెందిన కాయల కంబయ్య (67) తీవ్ర ఉబ్బసం వ్యాధితో బాధపడుతూ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గత పది సంవత్సరాలుగా ఉబ్బసం సమస్యతో బాధపడుతున్న కంబయ్య, ఎంతోమంది వైద్యులను సంప్రదించినప్పటికీ తన ఆరోగ్యంలో మార్పు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిన్న ఉదయం సుమారు 7:30 గంటలకు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తీవ్రమవడంతో, బాధను భరించలేక ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిసింది. వెంటనే ఆయన భార్య లక్ష్మమ్మ మరియు చిన్న కుమారుడు కలిసి కంబయ్యను అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్నప్పటికీ ఆయన పరిస్థితి విషమించడంతో కోలుకోలేక మరణించినట్లు వైద్యులు తెలిపారుఈ ఘటనపై కంబయ్య భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు అవుకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకకమిషన్తో బీసీ కులగణన చేపట్టాలి.

**.బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం దామాషా ప్రకారం అందాలని,బీసీ జన గణన పూర్తి అయిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.**

**మురళీధర్ రావు కమిషన్ సిఫార్సుల మేరకు 52% అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి. -బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు**

**విజయవాడ 12, డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**

1.స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని ఎన్నికలకు ముందే బీసీల కుల గణన చేపట్టి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 340 ద్వారా వెనుకబడిన తరగతులకు న్యాయం చేసే దిశగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, నేడు విజయవాడ ప్రెస్ క్లబ్ నందు బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు గారు పత్రికా సమావేశంలో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్ల కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2. వెనుకబడిన తరగతుల సామాజిక–ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలి.

ఈ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని వీరు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధిలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నమూనా చేసిందని.. ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్న 42 శాతం బీసీల వాటా దక్కాలని ఒక పెద్ద చర్చే నడుస్తుందని వీరు కూటమి ప్రభుత్వానికి గుర్తు చేశారు. 3. కాక కాలేల్కర్, బి.పి మండల్, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బీసీలకు వాటా రావాలని ముందుగానే రిపోర్ట్స్ ఉన్న ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనని వీరు విచారం వ్యక్తం చేసారు. కచ్చితంగా ఆంధ్రప్రదేశ్లో బీపీ మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి 52 శాతం రిజర్వేషన్ శాతాన్ని కల్పించాలని వీరు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని పక్క రాష్ట్రాల తెగింపు చూసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తెలుసుకొని బీసీ సమాజం పట్ల తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని వీరు హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్లోని స్థానిక సంస్థల ప్రస్తుత పదవీకాలం ఏప్రిల్ 2025 వరకు పొడిగించారని, రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా, ప్రభుత్వం షెడ్యూల్ను ముందుకు తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తోందన్నారు. 2026 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని, ఈ సందర్భంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు, పెండింగ్లో ఉన్న అన్ని అడ్డంకులను మొదటి కుల జనాభా గణన ద్వారా పరిష్కరించాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని వీరు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో ముందుగా.. కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ బిల్లులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ఈ కీలకమైన సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాష్ట్రంలోని బీసీ జనాభాలో దాదాపు 56 శాతం మందికి సామాజిక న్యాయం కొరవడుతుందని, రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర అంశాలలో కుల గణనను నిర్వహించడానికిగాను రాష్ట్ర కుల గణన కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పై అంశాల పట్ల రాష్ట్రవ్యాప్తంగా బహుజనసేన మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని, పై అంశాల పట్ల ప్రభుత్వం త్వరత గతిన నిర్ణయం తీసుకొని బీసీ సమాజాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడపాలని వీరు తెలియజేశారు. ఈ పత్రికా సమయ సమావేశ కార్యక్రమంలో బహుజన బీసీ నాయకులు జయశంకర్ గారు, బహుజనసేన నాయకులు భాను ప్రకాష్, మావిళ్ళ వెంకటేష్, కుప్పం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ని కలిసిన

### బహుజన సేన రాష్ట్ర వ్యవస్థపకులు శ్రీ చందు వారి బృందం.

**అమరావతి, 12, డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్**

నేడు బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి సవిత ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయం పట్ల, బీసీల రిజర్వేషన్ల పట్ల, బీసీల రక్షణ చట్టం కోసం మరియు బీసీ కులగనన పూర్తి అయిన తర్వాత ఎన్నికలను నిర్వహించాలని కోరుతూ... జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని వీరు కోరి వినతి పత్రం సమర్పించారు.. స్పందించిన మంత్రిఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరతగతిన సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రిగారు హామీ ఇచ్చారని వీరు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో బహుజనసేన నాయకులు జయశంకర్ , భాను ప్రకాష్ , కుప్పం శివ కుమార్ , మావిళ్ళ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## చెర్ల కొండాపూర్ రాయికల్ మధ్యలో గల చేరువు కట్టపై సిమెంట్ రోడ్ కొరకు ప్రయత్నిస్తా

### -సర్పంచ్ గా పోటీ చేస్తున్న దేవుని రవి హామీ

**రాయికల్ పట్టణం డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను అనిసర్పంచ్ గా పోటీ చేస్తున్న దేవుని రవి అన్నారు రాయికల్ పట్టణానికి వెళ్ళాలి అంటే 6కిలోమీటర్లు తిరిగి పోవాల్సిందే చెరువు కట్టా పై నుండి పోతే కేవలం 2కిలోమీటర్లు కాగలదు అందుకే గ్రామప్రజల అవసరలా కొరకు చెరువు కట్ట పై సిమెంట్ రోడ్ కొరకు ఎం ల్ ఎ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిమెంట్ రోడ్ కొరకు ప్రయత్నిస్తా గ్రామం లొ సిమెంట్ రోడ్లువేములవాడ వెంకటి ఇంటి నుండి పోచమ్మ గుడి వరకు కరెంటు స్తంభాలు వేయించి లైట్లు పెడుతా పల్లె పై గంగపుత్ర సంఘం నుండి నాగమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మిస్తాను బతుకమ్మ ఘాటు మ్మెల్యే సంజయ్ కుమార్ సహకారం తో ఈ సంవత్సరం కట్టించబడును సంబరాలు ఘనంగా జరుపబడును బడి నుండి మైతపూర్ వరకు కిలోమీటర్స్ సీసీరోడ్ ప్రతి వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించబడును వృద్దులు ఒంటరి మహిళాలు బీడీ కార్మికులకు అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించగలను పల్లె మీద వైకుంఠధామంకు విద్యుత్ స్తంభాలు వెస్తాను మన పెద్ద లక్ష్మి నరసింహస్వామి గుడి లోపల సిమెంట్ బెడ్ వారము లొ పోయబడును ఊరి భద్రత కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం మన ఊరికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయబడును రైతులకు నీటి సౌకర్యం కల్పించబడును గ్రామ బడి ని పిల్లలకు క్రీడాలా కొరకు అట స్థలం కొరకు అభివృద్ధి చేస్తాను గ్రామ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేసి ప్రతి ఒక్కరికి సంతోషకరమైన ప్రగతిశీల గ్రామాన్ని నిర్మించిడమే నా ప్రధాన లక్ష్యం అని దేవుని దువాక రవి అన్నారు



## ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్న

### సర్పంచ్ అభ్యర్థి శేరి నాగిరెడ్డి

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని సాయిబాన్ పేట గ్రామపంచాయతీ బరిలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శేరి నాగిరెడ్డి గ్రామ సేవకుడిగా ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్న అని, పదవి కోసం కాదు ప్రజల కోసం పనిచేసే వాడినై మీ ముందు ఉంటానని శేరి నాగిరెడ్డి అన్నారు. మీ ఓటు ఆలోచించి ఊరి కోసం శ్రమించే నాయకుడు లా ఉండాలి గ్రామం అభివృద్ధి దిశగా యువ నాయకుడు కావాలని సర్పంచ్ అభ్యర్థి నాగిరెడ్డి అన్నారు. గ్రామ ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించగలరని అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న అని నాగిరెడ్డి అన్నారు.



## విజయం దిశగా దూసుకుపోతున్న నర్సింగాపూర్ సర్పంచ్ అభ్యర్థి భూమేష్

**తన ను గెలిపిస్తే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేస్తా**

**ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న గ్రామ ప్రజలు**

**గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్న నర్సింగాపూర్ సర్పంచ్ అభ్యర్థి స్వర్గం భూమేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి స్వర్గం భూమేష్ ఎన్నికల ప్రచారం రోజు రోజుకు జోరందుకుంటుంది విజయం దిశగా ముందుకు సాగుతున్నారు ప్రజలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు నర్సింగాపూర్ గ్రామ శివారులోని మిగులు ప్రభుత్వ భూమిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాయ%శీ% తో గ్రామంలోని నిరుపేదలకు పంపిణీ చేస్తానని అన్నారు అలాగే అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ లు గ్రామానికి తన సొంత ఖర్చుతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తారని శ్రీకృష్ణ గుడి కాడికి సీసీ రోడ్డు మడేలయ్య గుడి కాంపౌండ్ వాల్ నిర్మాణం యువకులకు ఓపెన్ జిమ్ తో పాటు గ్రంథాలయ నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు ఎక్కడికి వెళ్లినా ఏ వాడ వెళ్లినా ప్రజల నుంచి మహిళల నుంచి యువకుల నుంచి భూమేష్ కు భరోసా కల్పిస్తూ గెలుపు దిశగా ముందున్నారు ప్రజలనుండి వస్తున్న ఆశీర్వాదం ప్రచారానికి మరింత జోష్ తెచ్చింది ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో తన గెలుపుపై భూమేష్ ధీమా వ్యక్తం చేస్తున్నారు తాజా మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు అయన వెంట ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు





## మైతాపూర్ గ్రామంలో సర్పంచ్ గాఎవరు గెలుస్తారో ఆదివారం వరకు వేచి చూద్దాం

**రాయికల్ పట్టణం, డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**


జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో మైతాపూర్ గ్రామానికి ఒక విశిష్టత ఉంది అక్కడ రెండు వర్గాలుగా గోపి రాజిరెడ్డి గన్నె రాజ రెడ్డి ల మధ్య ప్రతి ఎన్నికాల్లో వీరిద్దరూ ప్రత్యర్థులు గానే నాయకులు వెంబడి తిరగడం వారికి పూర్తి ప్రచారం చేయడం ఇప్పుడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండు వర్గాలుగా చీలిపోయి గోపి రాజారెడ్డి వర్గం తలారినాగమణి రాజేష్ మంచి విద్యా వేత్తలు, గన్నె రాజిరెడ్డి రాజనాల సుందరి జయానందం లా మధ్య జరుగుతున్న పోరులా ఎవరు గెలుస్తారు అని మైతపూర్ ఓటర్లు చూస్తున్నారు


ఇదివరకు రాజనాల సుందరి పక్షాన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి బోగ శ్రావణి మైతాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసి బిజెపి పక్షాన మా అభ్యర్థి రాజనాలా సుందరి జయనందంకు ఓటు వేయాలని చెప్పడం మైథాపూర్ లో బలమైన నాయకుడు గన్నె రాజిరెడ్డి బిజెపి పక్షాన తిరగడాముతో, గోపి రాజిరెడ్డి తలారి నాగమణి రాజేష్ లా తరుపున మైతాపూర్ గ్రామాన్ని ఒకమారు పూర్తిగా ప్రచారం చేసి గెలుపు కొరకై పూర్తి ప్రయత్నిస్తున్నారు గోపిరాజ రెడ్డి!

ఈ ఎన్నికల్లో బలాబలాలు చూస్తే రాజనాల మధు ఎంపీటీసీగా గెలిచి మైతాపూర్ కొండాపూర్ గ్రామాల్లో కృషిచేసి తన తల్లి సుందరిని పోటీలో ఉంచాడు తప్పనిసరిగా మాకు గెలుపు ఖాయమని అదేవిధంగా ప్రచారంలో ము%శీ%దున్నాడు తలారి రాజేష్ కూడా మాజీ ఎంపీటీసీగా మైతాపూర్ లో చేసి అనేక అభివృద్ధి పనులు కూడా చేశాడు ప్రచారంలో మాత్రం ప్రతి ఇంటింటికి తిరిగి ఓటు వేయమనిమైతాపూర్ అడుగుతున్నారు ఏది ఏమైనా మైతాపూర్ గ్రామంలో వ్యవసాయ కూలీలు వృద్ధులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారు వారికి పింఛన్లు లేక రాయికల్ మండల ప్రజా పరిషత్,తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూన్నారు అ గ్రామ ప్రజలు మంచి విద్యావేత్తను అన్ని పనులు దగ్గరుండి చేసే నాయకుడు కావాలని, వారికి పింఛన్లు మాత్రం తప్పనిసరి ఇప్పి%శీ%చాలి అలాగే కొరుట్లకు వెళ్లేమైతాపూర్ బస్సు గ్రామము మధ్య నుండి వెళ్ళాలి అలాగే మైతాపూర్ నుండి జోగినిపల్లి వరకు కొత్త రోడ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుచరుడైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజ రెడ్డి మద్దతుతో బలమైన నాయకుడైన తలరి నాగమణి రాజేష్లకు పట్టు ఉన్న బిజెపి ఎంపీటీసీగా గెలిచిన రాజనాల మధు కూడా యువతలో మంచి పేరున్నా నాయకుడు మాజీ సర్పంచ్ గన్నే రాజరెడ్డి మద్దతు ఉన్న ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఆ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని

గ్రామంలో సిసి రోడ్డు మురికి కాలువలు కూడా నిర్మించాలి అని అక్కడి ఓటర్లా అభిప్రాయం ఈ ఇద్దరి మధ్య పోరులా ఎవరు గెలుస్తారో ఆదివారం వరకు వేచి చూద్దాం





## ఎంపీ నిధులతో గ్రామ అభివృద్ధి కి కృషి చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్



**తాండూరు డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**(గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచి గెలిచిన అభ్యర్థులు తమ గ్రామాన్ని ఎంపీ నిధులతో అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం యు .రమేష్ కుమార్ నివాసంలో గ్రామపంచాయతీ ఎన్నికలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు వార్డు సభ్యులు సర్పంచ్ స్థానాలలో గెలుపొందిన వారికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ బిజెపి నాయకులతో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యు. రమేష్ కుమార్ మరియు బిజెపి నాయకులు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎటువంటి భయభ్రాంతులకు లోనవ్వకుండా, ధైర్యంతో పార్టీ బలోపేతం దిశగా పోటీ చేసి విజయం సాధించడం అభినందనీయమని అన్నారు. ఇదే తీరుగా రాబోయే ఎంపీటీసీ .జడ్పిటిసి ఎన్నికల లో బిజెపి పార్టీ గుర్తుపై పోటీ చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇప్పుడు గెలిచిన అభ్యర్థులు ఎంపీ నిధుల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, మరియు నాయకులు సాహు శ్రీలత ,జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బాలప్ప , మరియు శ్రీకాంత్ శ్రీను, వెంకటేష్ ,ముదిరాజ్ సందీప్ ,వీరేశం తదితరులు ఉన్నారు





# రాయికల్ అయ్యప్ప స్వామి అలయంలో కాలభైరవ అష్టమి వేడుకలు

**రాయికల్ పట్టణం డిసెంబర్12, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో చేన్నమనేని నివేదిత కృష్ణారావు సాయప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ వైదిక నిర్వహణలో అయ్యప్ప స్వామి దేవాలయంలో పరమ పవిత్రమైన మార్గశిర బహుళ అష్టమి నాడు రుద్రుడు భయంకర స్వరూపంతో భైరవునిగా అవతరించాడు మృత్యుకే మృత్యువుగా కాలస్వరూపునిగా కాళి వల్లభునిగా కాశీ క్షేత్ర రక్షకునిగా అనుగ్రహిస్తున్నాడు పర్వకాలము పురస్కరించుకొని కాల భైరవ స్వామి వారికి ఉదయం తొమ్మిది గంటలకు పంచశత 54కలశ స్నపన పూర్వక విశిష్ట అర్చన కాలభైరవ హెూమం దదిమాష పాయసన్న నారికేల కూసుమాండ బలి సమర్పణ ఇట్టి కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వేడుకలు ఘనంగా నిర్వహించారు

# పుట్టినరోజు సందర్భంగా సందేల విక్రమ్ కుమారి నిత్యవసర సరుకుల పంపిణీ



**రాయికల్ పట్టణం డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షులు సందేల విక్రమ్ కుమారిని పుట్టినరోజు సందర్భంగా రాయికల్ లోని నిరాశ్రాయులు, మరియు దివ్యంగులు అటువంటి కుటుంబాలకు నిత్యావసర సరుకులు వాకర్ స్టాండులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమ%శీ%లో ట్రస్ట్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది

# టి ఎస్ ఎల్ ఎస్ ఏ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ పై రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన!!





**రాయికల్ పట్టణం డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ టి ఎస్ ఎల్ ఎస్ ఏ లీగల్ లిట్రసి ఆక్టివిటీ, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ పై జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి లో మెడికల్ సూపరిండెంట్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని పేషంట్లకు నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ జైపాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించారు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్నెస్ సెంటర్, ఫ్రీ డయాలిసిస్, ఉచిత మందులు ఉచిత పరీక్షలు, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సంబంధిత సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు పేషెంట్లకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జైపాల్ రెడ్డి గైనకాలజిస్ట్ డాక్టర్ రజిత, డాక్టర్ అనిల్ కుమార్, ఆరోగ్య మిత్ర ఆంజనేయులు, డీఈవో పవన్ కుమార్, ఎల్ టి మోహన్ కృష్ణ, హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాట్లవాయి గ్రామంలో అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టిన మహమ్మద్ నిజాముద్దీన్ హుస్సేన్






**రాయికల్ పట్టణం డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**మతము అనే నినాదంతో మరుగుతున్న మనుషులకు అజ్ఞానులకు తెలపటమే జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామం లో మహమ్మద్ హుస్సేన్ కుమారుడు మహమ్మద్ నిజాముద్దీన్ అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టడం (అన్నప్రసాదం) మనము భారతీయులమని మనకు మతమంటూ భారతీయులమేనని దేవుడనే వాడు ఒక్కడే అందరికి కలిసిమెలిసి జీవించేది భారతదేశం రాయికల్ మండల్ నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు హాజరై బిక్ష తీసుకొని కార్యక్రమాలు పూర్తి చేశారు మహమ్మద్ హుస్సేన్, నిజాముద్దీన్ ను ఆ గ్రామ ప్రజలు మండల ప్రజలు అభినందించారు

# ఫ్యాక్షన్ రాజకీయాలు, మానుకో

**కార్యకర్తలను కంట్రోల్ చేయని వ్యక్తి ఎమ్మెల్యే ఎలా ?**
**స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ గుబులు పుట్టింది**
**ఎస్టీ గ్రామాల్లో గెలిచింది బీఆర్ఎస్ అభ్యర్థులే**
**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తిరుమలపూర్ వెళ్ళక తప్పదు**
**తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**
**నిధుల కోసం గత్యంతరం లేక ఎన్నికలు**
**మొదటి దశలోనే బిఆర్ఎస్ 70% గెలిచాం**
**రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి**
**కాంగ్రెస్ బడా నేతల ఊర్లో కొట్టుకపోయిన కాంగ్రెస్**
**ఇది ట్రైలర్ సినిమా ఉంది**
**మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్**




**వికారాబాద్ జిల్లా , డిసెంబర్ 12(రిపబ్లిక్ న్యూస్)**
పార్టీ గుర్తులేని ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బెదిరిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఇక మానుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై నిప్పులు చెరిగారు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.
స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జరిగిన తీరు పై మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి శుక్రవారం తాండూర్ పట్టణంలోనీ తన నివాసంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.గుర్తులు లేని ఈ సర్పంచ్ ఎన్నికలలో గత 15 సంవత్సరాలుగా లేని అరాచకాలు, దౌర్జన్యాలు బెదిరింపులు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేశారని ఆరోపించారు. అందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయని తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఎన్నికలలో వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థులను కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రోత్బలంతో భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. అభ్యర్థుల వ్యాపారస్తులు ఉంటే వారి లైసెన్సులు , క్యాన్సల్ చేస్తామని, ఊర్లో తిరగనియ్యమని ఇలా బెదిరింపులకు గురి చేశారని అన్నారు. కుప్పన్ కోడ్, ఓగిపూర్ ఇలా కొన్ని ఊర్లలో తన అనుచరులపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేశారని అన్నారు. ఇలా కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేస్తే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఏం చేస్తున్నారని అర్థం కావడం లేదని ప్రశ్నించారు. కార్యకర్తలను కంట్రోల్ చేయని వ్యక్తి ఎమ్మెల్యే ఎలా అయ్యారో తెలుసుకోవాలని అన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలు మనోహర్ రెడ్డిని తాండూర్ లో చూపిస్తున్నారని పేర్కొన్నారు.
రూలింగ్ పార్టీ ఉన్న వారికి అనుకూలంగా రావాల్సిన రిజల్ట్ బిఆర్ఎస్ పార్టీకి బలంగా రావడం పై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జీర్ణించుకోలేక గుబులు పుట్టిందని అన్నారు. సోషల్ మీడియాలో 100 సీట్ల ప్రభంజనం అంటూ కాంగ్రెస్ నాయకులు ఊరిస్తున్నారాని హెగ్దేవా చేశారు. రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎంపీపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జడ్పీ పీఠం కూడా కైవసం చేసుకుంటామని అన్నారు. ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తిరుమలపూర్ వెళ్లెల్చింది అని అన్నారు.

**గత్యంతరం లేక ఎన్నికలు..**
రాష్ట్రానికి నిధులు రాలేవని తెలిసక గత్యంతరం లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించిందని రాష్ట్ర బిఆర్ ఎస్ అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి అన్నారు. తాండూర్ లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు 70% గెలవడం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కు ఉదాహరణ అని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నిర్వీరం అవుతుందని అన్నారు




**ఇది ట్రైలర్ మాత్రమే సినిమా ముందుంది**
స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఇది ట్రైలర్ మాత్రమే అని సినిమా ముందుందని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్ అన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బడా నాయకుల సొంత ఊళ్ళలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారని అన్నారు. గుర్తులేని కి ఎన్నికలలో భారీ మెజార్టీ అందించడం బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి అని . ఇది ట్రైలర్ మాత్రమే అని రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి పార్టీ గుర్తుల ఎన్నికలలో సినిమా మొత్తం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు రాజు పటేల్, రామలింగ రెడ్డి,మాడపతి శరణు తదితరులు ఉన్నారు.

# రాయికల్ విస్డం స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్






**రాయికల్ పట్టణం,డిసెంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం విజ్ డమ్ హై స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు ఆంగ్లము, గణిత ఆకృతులు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్ర విషయాలలో నుండి 50 రకముల నమూనాలు,వివిధ రకాల చార్టులు తయారుచేసి వాటిని వీక్షకులకు పోషకులకు వివరించారు దాదాపు 500 మంది పోషకులు పాల్గొని పిల్లలు తయారుచేసిన ప్రాజెక్టులను వివరిస్తున్న తీరును చూసి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఆరు మాసములలో నేర్చుకున్న వివిధ సబ్జెక్టులలోని ప్రధాన అంశాలను ప్రాక్టికల్ గా ప్రాజెక్టు రూపంలో తయారుచేసి ఇలాంటి కాన్ఫరెన్స్ కార్యక్రమాల్లో భయం లేకుండా వివరించడం ద్వారా విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుంచుకోగలుగుతారన్నారు బట్టి విధానానికి స్వస్తి పలకడానికి ఇలాంటి ప్రయోగాత్మక కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయన్నారు
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం

**అందుకే ప్రజలు పట్టం కట్టారు -బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొప్పి శ్రీహరి**



**తాండూరు డిసెంబర్ 12**
**(రిపబ్లిక్ న్యూస్)**



దేశంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే అవి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని అన్నారు జిల్లా ఓబీసీ బీజేపీ మోర్చా అధ్యక్షులు బొప్పి శ్రీహరి.శుక్రవారం తాండూర్ మండలం వీర్ శెట్టిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి తురుపు లక్ష్మి విజయం సాధించారు. దీంతో గ్రామంలోనే ఆమెను బలపరిచిన బిజెపి నాయకులు బొప్పి శ్రీహరి ఆమెకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు అలాగే ఉప సర్పంచ్ కూడా బిజెపి కైవసం చేసుకోవడం పై అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా బొప్పి శ్రీహరి మాట్లాడుతూ దేశంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అవుతున్నాయని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని. అనేక నిధులు కేంద్రం ద్వారానే గ్రామాలకు వస్తున్నాయని అన్నారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చి అందిస్తుందని అన్నారు ప్రజలు దీనిని గ్రహించాలని నేడు ఈ గ్రామపంచాయతీ విజయం ఇందుకు నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహులు జర్నప్ప హరి శ్రవణ్ పరశురాం వాకిటి శంకర్ నరసింహులు తదితరులున్నారు

# మండల కేంద్రంలో పలు సమస్యలను పరిష్కరించండి

**అధికారులను కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**





**అనంతపురం (శింగనమల), డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):**యల్లనూరు మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు.మండల వ్యాప్తంగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యల పై వినతులును ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వీకరించారు.మండల వ్యాప్తంగా పక్కా ఇండ్ల కొరకు, కొత్త పింఛన్లు,రైతుల పంట పొలాల మధ్య ఉన్న రోడ్ల అభివృద్ధి చేయుట కొరకు, అలాగే కొన్ని గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేయించాలని,రాకపోకలప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగింపుకు వినతి అందజేశారు. అలాగే రోడ్లలో ఉన్న గుంతలు పూడ్చేందుకు, మరమత్తులకు వినతి చేశారు. యల్లనూరు మండలం, గ్రామాలకు సింహాద్రిపురం నుండి వచ్చే బస్సు వేళలును ఉద్యోగులకు, ప్రజలకు సౌకర్యమైన సమయానికి వచ్చేలా చేయాలని కోరారు. అలాగే పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రోడ్లలో ఉన్న గుంతలు పూడ్చేందుకు మరమ్మత్తు పనులు వెంటనే చేయాలని అధికారులను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఇళ్ల పట్టాల దరఖాస్తు ను 14వ తేదీ వరకు పొడిగించినందున పక్కా ఇండ్ల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఫ్రీ సర్వే పేరిట చేసిన భూ అక్రమాలను వెంటనే గుర్తించి నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు. ప్రజలు అందించిన అర్జీలపై నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.అలాగే వినతులలో పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధించిన అధికారులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి అందజేశారు.

# ఘనంగా వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం – మోదీతో సుసాధ్యం ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. శుక్రవారం అనంతపురములోని గుత్తి రోడ్డులో భారత మాజీ ప్రధాని మంత్రి, భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి గారి కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేశారు. అనంతరం మంత్రులు, తదితరులు వాజ్ పేయి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.





## ప్రపంచదేశాలకు దేశ సత్తా చాటి చెప్పిన మహొన్నత వ్యక్తి

ముఖ్య అతిథి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ దేశం నాది... ఈ దేశం కోసం నేను అని నమ్మిన మహానుభావుడు, దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వబోనని చెప్పిన వారు అటల్ బిహారీ వాజ్ పేయి, మోదీ జీ అని కొనియాడారు. ప్రతి ఒక్క పౌరుడి గుండెలోనూ ధైర్యం ఉంది, బలమైన నాయకత్వం ఉందనీ అన్నారు. దేశానికి చాలా కాలం కిందట మనకు అణుశక్తి లేకపోవడం వలన మనం బలహీనులుగా ఉన్నామని, దాని నుండి మనం అణుశక్తి దేశంగా నిలబడేలా అటల్ బిహారీ వాజ్ పేయి గారి సారథ్యంలో పోక్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచదేశాలకు మన భారత దేశ సత్తా చాటి చెప్పారన్నారు. ఆ కార్యక్రమానికి ఏపీజే అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించారని, గొప్ప కార్యక్రమం అన్నారు. నాటి నుండి నేటి వరకు గొప్ప దేశంగా ఎదిగిందంటే అణు దేశంగా ఉండడం, కార్గిల్ ను స్వాధీనం చేసుకోవాలనుకున్న పాకిస్తాన్ కి మన సైన్యం ద్వారా బుద్ధి చెప్పిన గొప్ప వ్యక్తి అటల్ జీ అని అన్నారు. ఒక్క ఓటుతో ప్రధాని పదవిని వదులుకున్నారు అని మంచి విలువలు, సిద్ధాంతం కలిగిన రాజయకీయ నాయకులు అన్నారు. నేడు మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెళ్తున్నదని అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శనీయులు అన్నారు. అటల్, మోదీ..సుపరిపాలన యాత్ర గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అటల్ యాత్రకు సంపూర్ణ మద్దతుతో కార్యక్రమంలో అందర్నీ పాల్గొనాలని సూచించారని పేర్కొన్నారు. ఓటుతో కూటమి ప్రభుత్వం గెలిచిన నాటి నుండి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు పోతున్నట్లు తెలిపారు.










మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల అభిమానం చూరగొన్న మంచి విలువలు ఉన్న రాజనీతిజ్ఞుడు, కవి హృదయం కలిగిన వారు అటల్ బిహారీ వాజ్ పేయి గారు అని కొనియాడారు. నేను పరాజయాన్ని అంగీకరించను... కొత్త మార్గాన్ని ఏర్పాటు చేస్తాను అని లక్ష్యాన్ని సాధిస్తాను అని తన కవిత్వంలో పేర్కొన్నారన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాల సమస్యలపై ఆయన స్పృశించారు అని అన్నారు. ఒకే సిద్ధాంతాన్ని... ఒకే పార్టీని నమ్ముకుని జీవించారని అన్నారు. పేదరికంలో పుట్టిన వారని, విద్య అందిస్తే భావితరాల జీవితం బాగుంటుందని ఉచిత నిర్బంధ విద్య సమగ్ర శిక్ష అభియాన్ అమలుతో... గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ్ రోజ్ గార్ యోజన అమలు చేసి గ్రామాల్లో ప్రజలకు పనులు కల్పించి, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించి రైతులకు ఆర్థిక చేయూత అందించారు అని అన్నారు. దేశ స్థిగతులు మార్చి ఉన్నతంగా కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించేలా చేసి, ఆర్థిక సంస్కరణలు తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పీఎంజిఎస్వై ద్వారా గ్రామాలకు రహదారులు అభివృద్ధి ఎంతగానో చేశారన్నారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా రహదారులు అభివృద్ధి చేయడం ద్వారా అంచెలంచెలుగా ఎక్స్ప్రెస్ హైవే లు, మౌలిక సదుపాయాలు కల్పన మెరుగు పడితే పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి అవుతుందని, స్థానికులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా చెప్పాలంటే నదుల అనుసంధానం చేయడం ద్వారా కరువు కాటకాల నుండి విముక్తి చేసేలా అనేక సంస్కరణలు చేశారని అన్నారు. సుపరిపాలన అందించిన ఆయనకు ఎలాంటి అవినీతి మచ్చ లేదు. నిష్కళంక వ్యక్తిత్వం వాజ్ పేయి గారిది అని పేర్కొన్నారు. కమ్యూనికేషన్, పోర్ట్ కనెక్టివిటీ, పొలిటికల్ కనెక్టివిటీ కి పునాది వేసిన గొప్ప వ్యక్తి మన అటల్ జీ అని అన్నారు. మన దేశ సమగ్రతకు ఎంతగానో కట్టుబడి ఉన్నారని, పోక్రాన్ అణ్వాయుధ పరీక్ష చేసి మన దేశ సత్తా ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. మన దేశంలో మోదీ జీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచం మొత్తం మన దేశం వైపు చూస్తోందని, అలాగే మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి గారి పాలనలో సుపరిపాలన, జాతీయ ఐక్యత, సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి సరికొత్త దిశను చూపించాయని, దేశం ఎలా ముందుకు సాగాలని దూరదృష్టి కలిగిన నాయకులు అటల్ జీ అని తెలిపారు. వారి ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కొనసాగిస్తూ ఈ పథకాలను మరింత విస్తరించారని అన్నారు. అందుకే గత 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 25 కోట్ల మందికి పైగా పేదరికం నుండి బయటపడగలిగినారని అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్డీఏ ప్రభుత్వం చేకూర్చిన ప్రయోజనాలు రాష్ట్రానికి అందించిన నిధులు, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకే ఈ బస్సు యాత్ర అని పేర్కొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ అటల్ జీ ఒక చిన్న బడి పంతులు బిడ్డగా తన విలువలు కలిగిన జీవితంతో అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగిన ఒక నాయకుడిగా ఎదిగారు అని అన్నారు. 1957 లో బలరాంపూర్ అనే నియోజకవర్గం నుండి గెలిచారని, గొప్ప రాజకీయ విలువలు కలిగిన ఉన్నతమైన వ్యక్తి అన్నారు. ఇతర దేశాల దురాక్రమణలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భారత దేశం బలపడడానికి పలు చర్యలు చేపట్టారన్నారు. కూటమి సభ్యులు అందరం కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాల ఏర్పాటుతో బస్సు యాత్ర కార్యక్రమాన్ని వారి శత జయంతి వేడుకల నేపథ్యంలో సమన్వయంతో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.













ఎంపీ మాట్లాడుతూ ఈ రోజు చాలా సుదినం అని, ప్రపంచ వ్యాప్తంగా ఆమోద యోగ్యమైన విలువలు కలిగిన రాజకీయ నాయకులు మన అటల్ బిహారీ వాజ్ పేయి గారు అని, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. 25 వ తేదిన అమరావతి నందు అటల్ జీ విగ్రహ ప్రతిష్ఠ పెద్దగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. గ్రామీణ రహదారులను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడం, గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాటు, కార్గిల్ యుద్ధ సమయంలో ఆయన స్ఫూర్తి సమగ్ర శిక్ష అభియాన్ అమలు, మహిళలకు గ్యాస్ అందించిన గొప్ప వారు అటల్ జీ అని, ఒక్క ఓటు తో ప్రధాన మంత్రి పదవి వదులుకున్న విలువలు కలిగిన నాయకుడు అని కొనియాడారు.

రాయదుర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వాజ్ పేయి గారి హయాంలో తాను పనిచేయడం, వారితో కలిసి మాట్లాడడం ఎంతో గొప్ప అనుభవం అని అన్నారు. నదుల అనుసంధానం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అభివృద్ధి కార్యక్రమంలో వాజ్ పేయి గారి కృషి అనిర్వచనీయం అని పేర్కొన్నారు. భారత మాత ముద్దు బిడ్డ భారత రత్న వారిని మనం స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ధర్మవరంలో ప్రారంభమైన అటల్ మోదీ – సుపరిపాలన బస్సు యాత్ర నిన్నటి బుధవారం ప్రారంభమైందని, కూటమి నేతలు ఎంతగానో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తుందని, మన రాష్ట్ర అభివృద్ధికి దేశంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, తనకు ప్రియతమ నాయకులైన వారు అటల్ బిహారీ వాజ్ పేయి, ఎన్టీఆర్ అని చాలా కాలం వరకు ప్రధాన మంత్రిగా వారు పని చేశారని కొనియాడారు. అజాత శత్రువు అని కొనియాడారు. కేంద్రంలో మోదీ జీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.

ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ అటల్ జీ చాలా గొప్ప నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో అదృష్టం భావిస్తున్నాను అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వాజ్ పేయి గారు ఆదర్శనీయులు అని, గొప్ప నాయకులు అని గుర్తు చేశారు.

ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గ్రామాలు, రహదారులు అభివృద్ధికి అటల్ బిహారీ వాజ్ పేయి గారి సేవలు ఎనలేనివి అన్నారు.

అహుడా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి గారి శత జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించుకున్న కార్యక్రమంలో మాట్లాడుతూ వారి సేవలు ఎన్నలేనివి అని ప్రశంసించారు.

మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ నూటికో కోటికో ఒక్కరు అన్నట్లు మన భారత దేశానికి ప్రధానమంత్రిగా ఉండి సుపరిపాలన అందిస్తూ అటల్ బిహారీ వాజ్ పేయి అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించడం జరిగిందనీ అన్నారు. విలువలు కలిగిన రాజకీయాలు ఆయన చేశారనీ, ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాల ఏర్పాటు ఎంతో సంతోషకరం అని అన్నారు. అనంతరం వాజ్ పేయి గారి మొమెంటో లను అందచేశారు.








## అఖిల భారత మేయర్ల సదస్సుకు అనంత మేయర్ వసీం

### ఈనెల 13,14 తేదీల్లో సూరత్ లో సమావేశం



**అనంతపురం కార్పొరేషన్, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** అఖిల భారత మేయర్ల సదస్సుకు అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం హాజరుకానున్నారు. ఈ మేరకు అనంతపురం నగర మేయర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో 116వ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ మేయర్ కు ఆహ్వానము అందింది. సమావేశంలో వివిధ నగరాలకు సంబంధించిన మేయర్లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత మేయర్ల కార్యనిర్వాహక కమిటీ సభ్యులను ఎంపిక చేసుకుంటున్నారు. రాబోవు రోజుల్లో దేశంలోని ఆయా కార్పొరేషన్లలో మేయర్లకు సంబంధించిన అంశాలు, కార్పొరేషన్ల అభివృద్ధికి మేయర్లు తీసుకునే కొత్త విషయాలకు సంబంధించి చర్చిస్తారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీం శుక్రవారం వెళ్లారని మేయర్ కార్యాలయం ప్రకటనలో తెలిపింది.ం

## రెండో విడత ఎన్నికల్లో అందరూ సహకరించాలి

### - జోగిపేట ఎస్సై పాండు గౌడ్





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్ )**ఈనెల 14వ తేదీన గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో భాగంగా శుక్రవారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో జోగిపేట ఎస్సై పాండుగౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో కలియ తిరిగారు. శుక్రవారం సాయంత్రం తో ప్రచారం ముగిసిపోవడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పోలీసులు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడిష్ట బందోబస్తు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా అల్మాయిపేట గ్రామంలో ఎస్సై పాండు సిబ్బందితో కలిసి సర్పంచ్ అభ్యర్థులకు గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. అలాగే గుంపులు గుంపులుగా ఉండకూడదు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా గ్రామస్తులు పోలీసులకు సహకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే మాత్రం దాని తగిన చర్యలతో పాటు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి ఉంటుందని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు.

# ప్రతిభలో విభిన్న ప్రతిభావంతులే మిన్న

### వికలత్వం శరీరానికి మాత్రమే కానీ .. మేధస్సుకు కాదు

### అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతులే రాణింపు -పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్యసాయి ప్రతినిధి, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** సమాజంలో సకలాంగులతో పాటు దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి తో కలిసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతిభలో దివ్యాంగులు సకలాంగులకు దీటుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వికలత్వం శరీరానికి మాత్రమే కానీ మేధస్సుకు కాదన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడల్లో రాణించి ఖ్యాతి సంపాదిస్తున్నారని అందుకు ఉదాహరణ ఈ మధ్య అంధుల మహిళల క్రికెట్ ఛాంపియన్ గా భారత్ జట్టు నిలిచిందని ఆ జట్టుకు నాయకత్వం వహించిన మన ప్రాంత కుమారి దీపికనే ఉదాహరణ అన్నారు. అదేవిధంగా భౌతిక శాస్త్రంలో స్టీఫెన్ విలియం ఫకింగ్, సుధా చంద్రన్ ,శేఖర్ నాయక్,టీ సీ దీపికా లాంటి ఎంతో మంది శాస్త్రవేత్తలుగా క్రీడాకారులుగా సినీ గాయకులుగా నాట్య కళాకారులుగా వివిధ రంగాల్లో రాణించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొట్ట మొదటి సారిగా పెన్షన్లను రెట్టింపు చేసి దివ్యాంగులకు ఆర్థికంగా చేయూత నిచ్చి అండగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని విమర్శించారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సకలాంగులు ఉంటే సకలాంగులకు దీటుగా దివ్యాంగులు ఏదైనా సాధించవచ్చని కొన్ని రంగాల్లో అక్షరాల నిరూపిస్తున్నారని పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు సముచిత స్థానం**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సకలంగుల కంటే దివ్యాంగులు అత్యంత ప్రతిభావంతులని కొనియాడారు. దివ్యాంగులు అంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక అభిమానం అని అందుకే కూటమి ప్రభుత్వంలో ఆ రంగాలకు ఏడు వరాలు ప్రకటించారని అందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించే విధంగా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళలకు ఇచ్చిన విధంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి పెద్దపీటవేశారని గుర్తు చేశారు. వికలాంగులకు జిల్లా కేంద్రంలో వికలాంగుల భవన్ ఏర్పాటు చేయాలని వారు కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇల్లు ఇంటి పట్టాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులు ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికలత్వం కలిగిన కళాకారులు ప్రదర్శించిన నాట్యాన్ని తిలకించారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, నారాయణస్వామి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సువర్ణ, డి ఆర్ డి ఏ వెంగు పిడి నరసయ్య ,దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు డీఎస్పీఓ కిషోర్ ,రాష్ట్ర వడ్డెర డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,,టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# వేతనాల పెంపు కోసం అంగన్వాడీల పోరు

### అనంత కలెక్టరేట్ ధర్నాలో వేలాది మంది అంగన్వాడీలు - కనీస వేతనం అమలు చేయాల్సిందే

### మినీ ప్రమోషన్ జీఓ వెంటనే అమలు చేయాలి - ప్రమోషన్లలో రాజకీయ జోక్యం ఆపాలని సిఐటియు నేతల డిమాండ్







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్. నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షురాలు శకుంతల, ప్రధాన కార్యదర్శి రమాదేవి, నగర కార్యదర్శి ముత్తుజ తదితరులు పాల్గొని ధర్నానుద్దేశించి ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనందాగారికి వినతి పత్రము సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 2019 నుండి అంగన్వాడీ ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా వేతనాలు పెరగలేదు. ప్రతిపక్షంలో అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా నిలిచిన టిడిపి%-%కూటమి ప్రభుత్వం నేడు వేతనాల పెంపు విషయాన్ని పూర్తిగా పక్కనబెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన హామీలైన వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చే జీఓ అమలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయని పేర్కొన్నారు.ఉద్యోగులపై రోజురోజుకూ పని భారం పెరుగుతుండగా,పోషణ ట్రాకర్, బాలసంజీవని వంటి యాప్స్ పనిచేయకపోయినా వాటిని బలవంతంగా అమలు చేస్తున్నారని, ఫోన్లు పనిచేయకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సత్యసాయి జిల్లాలో అంగన్వాడీ సిబ్బందిపై వేటువేసుకున్న దాడులు, కొన్ని ప్రాంతాల్లో అక్రమ మెమోలు, రాజకీయ జోక్యం తీవ్రంగా నిరసనీయమని అన్నారు.గత ఉద్యమాల ఫలితంగా 4,687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చే జీఓ సాధించినప్పటికీ, ముఖ్యమైన వేతనాల పెంపు, గ్రాట్యూటీ, యాప్ సమస్యలు ఇంకా పరిష్కరించలేదని పేర్కొన్నారు.తాజాగా గుజరాత్ హైకోర్టు అంగన్వాడీ వర్కర్లను 3వ తరగతి ఉద్యోగులు, హెల్పర్లను 4వ తరగతి ఉద్యోగులు గా గుర్తిస్తూ, పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ప్రకారం జీతాలు పెంచాలని ఇచ్చిన తీర్పును స్వాగతించుకుంటూ, ఆ తీర్పును ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు పెరుగుతున్న పని భారం, యాప్ ఒత్తిళ్లు, ఆరోగ్య సమస్యలు, కొంతమంది అధికారుల ఇబ్బందికర వైఖరి వల్ల ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. అనార్హులకు ప్రమోషన్లు ఇచ్చి అర్హులను వంచించే విధానాన్ని వెంటనే ఆపాలని కోరారు.

ముఖ్య డిమాండ్లు : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి.1,810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి.సుప్రీంకోర్టు గ్రాట్యూటీ తీర్పును తక్షణమే అమలు చేయాలి.అన్ని యాప్లను రద్దు చేసి ఒక్క యాప్ మాత్రమే అమలు చేయాలి.నాణ్యమైన 5జి ఫోన్లు ఇవ్వాలి.సెంటర్ అద్దెలు, వంట గ్యాస్ సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే భారీ స్థాయిలో దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమవుతామని నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కాత్యాయిని మేరీ, మహాలక్ష్మి, శంకరమ్మ, గోవిందమ్మ, రేష్మా, గంగా, షాహీనా, ధనలక్ష్మి, శ్రీదేవి, అరుణ, రామాంజనమ్మ, శకుంతలమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ సభ్యురాలు





**గుత్తి డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు కె.వి గచ్చి బాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో స్టోర్ రూమ్ను పరిశీలించగా, అక్కడ గడువు ముగిసిన (ఎక్స్పైరీ అయిన) రాగి పిండి ప్యాకెట్లను గుర్తించారు. వాటిని ఇక్కడ ఎందుకు ఉంచారని ఆమె హెచ్ఎం సుంకన్నను ప్రశ్నించగా, పొరపాటు జరిగిందని, వాటిని ఉపయోగించడం లేదని హెచ్ఎం బదులిచ్చారు. వెంటనే ఆ ప్యాకెట్లను బయట పారవేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం గడ్డు కనపడకపోవడంతో హెచ్ఎం సుంకన్నను ప్రశ్నించగా, ఆయిపోయినాయిని సమాధానం ఇవ్వగా గడ్డు పంపిణీ చేసే ఏజెన్సీ వారిని ఆరా తీశారు. విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ఇంటి నుంచి క్యారీ తీసుకొచ్చుకోకూడదు మన స్కూల్ లోనే మంచి పోషకమైన భోజనం అందిస్తారని వారు సూచించారు

## ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

### సుమోటోగా విచారణకు సిద్ధం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్లో అతిపెద్ద ఎయిర్లైన్స్గా ఉన్న ఇండిగో తన స్థానాన్ని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయా లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్లు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది. ,÷÷-లట్ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷÷-లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానెల్ సభ్యులను పంపించింది. ,÷÷-లట్ ఆపరేషన్స్, చెల్లింపులు, ప్యాసెంజర్లకు సహాయం అందించడం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది. ఇక ఇండిగో వ్యవహారాలను పర్యవేక్షించేందుకు డిప్యుటేషన్ పై వెళ్లిన నలుగురు ఫ్లైట్ ఆపరేషన్ ఇన్స్పెక్టర్లపై కూడా వేటు పడింది. దీంతో పాటు సంస్థలోని సిబ్బంది నిర్వహణ, విధుల కేటాయింపు, డ్యూటీలకు సంబంధించిన కొత్త నిబంధనల కోసం సంస్థ ఏమేరకు సంసిద్ధంగా ఉందో తేల్చేందుకు నలుగురు సభ్యులతో ఓ కమిటీని కూడా ఏర్పాటయ్యింది.